# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY

కామారెడ్డి
సంపుటి: 2 సంచిక: 243

బుధవారం,
జులై 03, 2024

పేజీలు: 8
వెల:రూ.3/-

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI




# డ్రగ్స్‌పై నిఘా!

- సరిహద్దుల్లో సైన్యంలా రాష్ట్రంలోకి డ్రగ్స్ రాకుండా పోలీసు పహారా ఉండాలి
- మనం ఏ స్థాయిలో ఉన్నా, ఎంత సంపాదించినా మన పిల్లలు బాగుండాలి
- తెలంగాణకు ఆంధ్ర–ఒడిశా సరిహద్దు (ఏవోబీ) నుంచి గంజాయి వస్తోందనే సమాచారం
- దేశంలో ఎక్కడ తీవ్రవాద, ఉగ్రవాద కదలికలు, అరెస్టులు అయినా, బాంబు పేలుళ్లు జరిగినా అదనపు సమాచారం
- రాజకీయ వ్యవస్థపై నిఘా తగ్గించి నేరాలపై నిఘా పెట్టి నేరగాళ్లను పట్టుకోవాలని పోలీసు అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచన

హైదరాబాద్

ఒకప్పుడు గుడుంబా పెద్ద సమస్యని, ఇప్పుడు అది లేదని, ప్రస్తుతం పల్లె, పట్టణం తేడా లేకుండా డ్రగ్స్ సమాజాన్ని పట్టి పీడిస్తున్నాయని సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మనం ఏ స్థాయిలో ఉన్నా, ఎంత సంపాదించినా మన పిల్లలు బాగుండాలని కోరుకుంటామని, ఆ పిల్లలే డ్రగ్స్ బారిన పడితే ఎలా ఉంటుందని ఆయన ప్రశ్నించారు. తెలంగాణకు ఆంధ్ర–ఒడిశా సరిహద్దు (ఏవోబీ) నుంచి గంజాయి వస్తోందనే సమాచారం ఉందని తెలిపారు. చొరబాట్లు, ఇతర సమస్యలు రాకుండా దేశ సరిహద్దుల్లో సైన్యం మాదిరిగానే రాష్ట్ర సరిహద్దుల్లోనూ పోలీసులు అలా అప్రమత్తంగా ఉండి, పహారా కాసి తెలంగాణలోకి గంజాయి మొక్క, డ్రగ్స్ రాకుండా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. హైదరాబాద్ నగరంలోని మూడు పోలీసు కమిషనరేట్ల పరిధిలోని ఇన్‌స్పెక్టర్లు, ఆపై స్థాయి అధికారులతో కమాండ్ కంట్రోల్ సెంటర్ (సీసీసీ)లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పోలీసు శాఖలో సీబీసీఐడీ, ఏసీబీ, గ్రేహౌండ్స్, అక్టోపస్ వంటి విభాగాలు ఏర్పాటు చేశారని, ప్రస్తుతం సైబర్ నేరాలు, డ్రగ్స్ సమాజాన్ని పట్టి పీడిస్తున్నందున సైబర్ సెక్యూరిటీ బ్యూరో, యాంటీ నార్కొటిక్స్ బ్యూరో ఏర్పాటయ్యాయన్నారు. డ్రగ్స్, సైబర్ నేరాలు పట్టిపీడిస్తున్నందున వాటిని అరికట్టేందుకు అవసరమైన సామర్థ్యాలను అందిపుచ్చుకోవాలని పోలీసులకు సీఎం సూచించారు. ఐపీసీ, సీఆర్‌పీసీల స్థానంలో కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టాలు తెచ్చినందున వాటిపైనా పూర్తి అవగాహన తెచ్చుకోవాలని, అందుకు అవసరమైన శిక్షణ తీసుకోవాలన్నారు. అలా శిక్షణ పొందినప్పుడే సమాజం నుంచి నూతనంగా ఏర్పాటయ్యే సవాళ్లను ఎదుర్కొవచ్చని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడ తీవ్రవాద, ఉగ్రవాద కదలికలు, అరెస్టులు అయినా, బాంబు పేలుళ్లు జరిగినా అదనపు సమాచారం కోసం కేంద్ర హోం శాఖ నుంచి ఆయా రాష్ట్రాల పోలీసులు తెలంగాణ ఎస్ఐబీ సహకారం కోరతారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్ర పోలీసులు, హైదరాబాద్ పోలీసులపై అందరికీ నమ్మకం ఉందని, నేరగాళ్ల ఆలోచనను, వాళ్లు వేసే ఎత్తుగడలను ముందే గుర్తించి ఆ నేరాలను అరికట్టే ప్రణాళిక రచించి, అందుకు అవసరమయ్యే శిక్షణ పొందుతున్నందునే తెలంగాణ పోలీసుకు జాతీయ స్థాయి గుర్తింపు ఉందని సీఎం అన్నారు. లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్, గ్లోబలైజేషన్‌తో మన ఉత్పత్తులు విదేశాలకు, విదేశీ ఉత్పత్తులు మన దేశానికి వస్తున్నట్లే, నేరగాళ్లు సైతం విదేశాల నుంచే ఇక్కడ నేరాలకు పాల్పడుతున్నారని, వాటిని సమర్థంగా ఎదుర్కోవడానికి అవసరమైన నైపుణ్యాలు పెంపొందించుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. పోరాటాలతో ఏర్పడిన తెలంగాణలో పదేళ్లలో ఆశించిన ఫలితాలు రాకపోవడంతో



## లోక్‌సభ నిరవధిక వాయిదా

- లోక్‌సభ ఎన్నికల్లో విపక్ష కూటమి అసత్యాలను ప్రచారం చేసినా పరాజయం తప్పలేదని ఎద్దేవా
- మోదీ ప్రభుత్వం విపక్ష నేతలపై ఈడీ, సీబీఐ దాడులతో వేధింపులకు గురిచేస్తోందని రాహుల్ విమర్శ
- రాష్ట్రపతి ప్రసంగంలో వికసిత్ భారత్ లక్ష్యాలను వివరించారు
- ఈ దిశగా తమ ప్రస్థానం సాగుతుందని స్పష్టం

# బీఆర్ఎస్‌దే మళ్లీ అధికారం

- తెలంగాణలో బీఆర్ఎస్ మళ్లీ గెలిచి 15 ఏళ్లు అధికారంలో ఉంటది
- కాంగ్రెస్ పార్టీకి ఒక లక్షణం ఉంది
- ఒకసారి అధికారంలోకి వస్తే పిచ్చిపిచ్చి పనులన్నీ చేసి ప్రజల చేత ఛీ అనిపించుకునేలా వాళ్ళు ప్రవర్తిస్తారు
- బీఆర్ఎస్ ప్రభుత్వంలో జడ్పీ చైర్మన్లు అందరూ రాష్ట్రం అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారు
- పజా జీవితంలో ఒకసారి నిలిచిన తర్వాత అధికారం ఉన్నా లేకపోయినా ప్రజల కోసం పని చేసేటోళ్లే నిజమైన రాజకీయ నాయకులు



హైదరాబాద్

తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తదని, మరో 15 ఏళ్ళు అధికారంలో ఉంటదని ఆ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ధీమా వ్యక్తంచేశారు. కాంగ్రెస్ పార్టీకి ఒక లక్షణం ఉందని, ఒకసారి అధికారంలోకి వస్తే పిచ్చిపిచ్చి పనులన్నీ చేసి ప్రజల చేత ఛీ అనిపించుకునేలా వాళ్ళు ప్రవర్తిస్తారని అన్నారు. గతంలో ఎన్టీఆర్ పాలన తర్వాత అలాగే జరిగిందని ఆయన గుర్తుచేశారు.

## ఆగస్టు రెండోవారంలో నీట్-పీజీ పరీక్ష నిర్వహణ..!

- నీట్- పీజీ 2024 ఎంట్రన్స్ ఆన్‌లైన్‌లో నిర్వహణ
- ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం గత నెల 23న నీట్-పీజీ పరీక్ష జరుగాల్సి ఉంది
- కానీ కాంపిటీటివ్ పరీక్షల సమగ్రతపై విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా ఒక రోజు ముందు గత నెల 22న -నీట్-పీజీ 2024-పరీక్షను వాయిదా



## ఆ గ్రామ పంచాయతీలు విలీనం చేయాలంటూ రేవంత్ రెడ్డికి మంత్రి తుమ్మల లేఖ

- రాష్ట్ర విభజన సందర్భంగా ఏపీలో మొత్తం ఏడు మండలాలు విలీనం అయ్యాయి
- భద్రాచలం పట్టణం మినహా మండలంలోని గ్రామ పంచాయతీలు ఏపీలో విలీనం అయిన సంగతి తెలిసిందే.
- పట్టణం శివారు నుంచి ఆంధ్రప్రదేశ్‌లో విలీనకావడంతో డంపింగ్ యార్డుకు సైతం స్థలం లేక ఇబ్బందులు
- భద్రాచలం ఆనుకొని ఉన్న 5గ్రామ పంచాయతీలు తమను తెలంగాణలో కలపాలంటూ తీర్మానాలు

ఖమ్మం

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన సందర్భంగా నవ్యాంధ్రప్రదేశ్‌లో విలీనమైన భద్రాచలం మండలంలోని ఐదు గ్రామ పంచాయతీలను తెలంగాణలో విలీనం చేసేలా చొరవ తీసుకోవాలంటూ సీఎం రేవంత్ రెడ్డికి వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు లేఖ రాశారు. ఈనెల ఆరో తేదీన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సీఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి .



## మున్సిపల్ అధికారులపై రాజకీయ నాయకుల పెత్తందారీతనం ఏంటి ..?

- మున్సిపల్ అధికారులకు సమాచారం అడగాగా చైర్మన్ భర్తను పంపించడం వెనుకాల మాతులాబ్ ఏంటి...?
- మున్సిపల్ కమిషనర్ ఎందుకు భయపడుతున్నారు...?
- భార్య చైర్మన్ అయితే భర్త పెత్తనం ఏంటి...?
- ప్రతీరోజు మున్సిపల్ ఛైర్ పర్సన్ పర్యటిస్తుంది ఫోటోలకే పరిమితమా?
- మున్సిపల్ ఆఫీస్ కు కూతవేటు దూరంలో రోడ్డుపై మురుగునీరు నిలుస్తున్న శానిటేషన్ అధికారులు పట్టించుకోకపోవడం వెనక మతలబు ఏంటి ?
- మున్సిపల్ వార్తలు రాస్తున్నటువంటి విలేకర్లతో మీది పత్రికస్వేచ్ఛ..
- మాది వ్యక్తి స్వేచ్ఛ.. అంటున్న కామారెడ్డి మున్సిపల్ చైర్మన్ భర్త, కొందరు కౌన్సిలర్లు.
- వ్యక్తిగత స్వేచ్ఛ అంటే ఏమిటి ?
- మున్సిపల్ కు రావలసిన రాబడి మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే రాలేకపోతుందా

కామారెడ్డి పట్టణంలో రోజు రద్దీగా ఉండే ప్రాంతం అటు రైల్వే స్టేషన్ కి వెళ్ళేవారు మరోపక్క కోర్టుకు వెళ్లేవారు అక్కడినుండి ఎంతో మంది రోజు ప్రయాణిస్తున్న మురికి కాలువ నీళ్ళు రోడ్డు పై చెరువును తలపిస్తున్న పట్టించుకునే పాపాన పోని మున్సిపల్ అధికారులు. ఇలాంటి వివిధ సమస్యలపై పాత్రికేయులు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ప్రశ్నించగా ఆ సమస్య మాకు తెలియదంటూ దాటవేస్తూ తప్పించుకుంటున్నారు. అక్రమ కట్టడాల గురించి సమాచారం అడుగగా ఇవ్వకపోవడంతో పాటు మున్సిపల్ చైర్మన్ భర్తతో పాటు అక్కడ ఉన్నటువంటి కొందరు కౌన్స్ లర్లు వార్త రాసిన విలేకరులను భయ భ్రాంతులకు గురిచేశారు. నిత్యం మున్సిపల్ కు సంబంధించిన పలు సమస్యలపై వార్తలు వస్తున్నా మున్సిపల్ అధికారులు ఎలాంటి స్పందన లేకపోవడం మున్సిపల్ పరిధిలోని ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తుంది. మరి 40 కోట్ల రూపాయల అప్పును ఏ విధంగా మున్సిపల్ అధికారులు సమకూర్చుతారో ప్రజలకు సమాధానం చెప్పే బాధ్యత మున్సిపల్ అధికారులపై ఉంది. అయినప్పటికీ మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఏంటని పత్రిక విలేకరులు వెళ్లి అడగగా మాకు రాజకీయంగా ఒత్తిళ్లు బాగా ఉన్నాయి అని చెబుతున్నారు తప్ప ఆ ఒత్తిడి తెచ్చే రాజకీయ నాయకుడు ఎవరు అనే విషయం మాత్రం చెప్పలేకపోతున్నారు. ఇక్కడ జరుగుతున్నటువంటి అక్రమ కట్టడాలు కావచ్చు, ప్రతి సమస్యను మున్సిపల్ అధికారులు వారిపై భారాన్ని ఎందుకు మోస్తున్నారు. ఇట్టి అక్రమ నిర్మాణాలపై తగు చర్యలు తీసుకొని ఉంటే మున్సిపల్ లో మిగులు బడ్జెట్ ఉండి సమస్యలన్నీ తీరుతాయని కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు కోరుకుంటున్నారు

# బిజెపి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 2: పార్లమెంట్ సాక్షిగా రాహుల్ గాంధీ హిందువుల పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలకు వ్యతిరేకంగా పరిగి పట్టణంలోని బస్టాండ్ ఎదుట బీజేపీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు ఈ సందర్భంగా బిజెపి టెలికాం అడ్వైజరి కమిటీ సభ్యులు హరికృష్ణ మాట్లాడుతూ, రాహుల్ గాంధీ హిందువులకు వ్యతిరేకంగా ఒక ప్రణాళిక తో సనాతన ధర్మాన్ని కించపరిచే విధంగా, హిందుత్వాన్ని నాశనం చేసే విధంగా ప్రవర్తించడం దురదృష్టకరమని అన్నారు. హిందువులు ఎప్పుడూ హింసనే ప్రేరేపిస్తారని, హింస ద్వేషం వాటితో దేశాన్ని వల్లకాడు చేస్తున్నారనే విధంగా అక్కసు వెళ్లగక్కడం కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపానికి నిదర్శనమని అన్నారు. మరి ఈ దేశంలో హిందువులు హింసను ప్రేరేపిస్తే ఇతర ఇతర మతాలకు చెందిన వారు ఇక్కడ ఉండేవారా అని ప్రశ్నించారు? హిందువులు హింసను ప్రేరేపిస్తే మరి దేశం లో తీవ్రవాద దాడులు, జమ్మూ కాశ్మీర్లో రాళ్లదాడులు, పూజారుల హత్యలు, మతం పేరుతో ఈ దేశంలో నెలకొంటున్న దాడులకు కారకులెవరో రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు రాహుల్ గాంధీ హిందువుల ఓట్లు వేస్తే గెలవలేదా? అని ప్రశ్నించారు. కేవలం మైనారిటీల ఓట్ల కోసం ఈ దేశంలో సనాతన ధర్మాన్ని మట్టి పెట్టాలని ఆలోచించడం నీతిమాలిన చర్య అని మండిపడ్డారు. వెంటనే రాహుల్ గాంధీ హిందూ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని, తాను అన్న మాటలను వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. దేశంలో ఉన్న హిందువులు కూడా కాంగ్రెస్ పార్టీ విధానాలను అర్థం చేసుకోవాలని, భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గట్టి గుణపాఠం చెప్పాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# సొంత నిధులతో పోచమ్మ గుడి నిర్మాణం చేపట్టిన మేయర్ శాంతి కోటేష్ గౌడ్

## – శ్రీరామ్ నగర్ కాలనీలో సుమారు 7 లక్షల వ్యయంతో గుడి స్లాబు నిర్మాణం..



మేడ్చల్ మల్కాజిగిరి / జవహర్ నగర్ జులై 2 (తెలంగాణ కెరటం): కాప్రా మండలం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 12వ డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీలో పోచమ్మ గుడి నిర్మాణ కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ శాంతి కోటేష్ గౌడ్ ముందుగా చెప్పినట్లు తన సొంత నిధులుతో సుమారు ఏడు లక్షల రూపాయల నిధుల వ్యయంతో గుడి స్లాబ్ నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము గుడి నిర్మాణం గురించి ఇచ్చిన మాట ప్రకారం కట్టుబడి ఉన్నామని అన్నారు.



ఈ గుడి నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరుతున్నట్లు తెలిపారు. ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మునిగాల సతీష్ కుమార్, ఆలయ కమిటీ ప్రెసిడెంట్ సాంబయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రతాప్ చారి, కోశాధికారి లక్ష్మణ్, ,వైస్ ప్రెసిడెంట్ సుశీల బాబు, సత్యనారాయణ, డివిజన్ కార్పొరేటర్ రవి, కాలనీ మేంబర్స్ శిల్పి సత్యనారాయణ, రాము, కృష్ణ రవీందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కాలనీవాసులపై జరిగిన దాడికి

## – స్పందించిన మాజీ కౌన్సిలర్ ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ



తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: వనపర్తి జిల్లా కేంద్రంలోని 30 వార్డులో బీసీ కురుమన్న, బాలస్వామి లపై జరిగిన దాడికి స్పందించిన మాజీ కౌన్సిలర్ ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్. ఆదివారం రోజున కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో కొంత అక్రమాలు చోటు చేసుకున్నాయనీ, కొందరి కనుసన్నల్లో కాలువల లైనింగ్ మారుస్తూ జరిగే పరిణామాన్ని ప్రశ్నించిన బీసీ కురుమన్న, బాలస్వామి పై కాంట్రాక్టర్ మనుషులు పారలు రాళ్లతో దాడి చేయడానికి ఖండిస్తూ మంగళవారం జంగిడిపురంలోని కురుమయ్య ఇంటికి చేరుకున్న నాయకులు కాలనీవాసులు కులస్తులు.బీసీ కురుమన్నను బాలస్వామిని పరామర్శించిన తర్వాత మాట్లాడుతూ ఇకముందు ఎవరు అయినా కాలనీలో దౌర్జన్యాలు చేయడం మానుకోవాలని మీ పనులు చట్టబద్ధంగా చేయాలని ప్రజలకు ఉపయోగపడే ప్రభుత్వ పనులను ఇష్టానుసారంగా చేయరాదని ఎస్టిమేట్ ఎలా ఉంటే అలాగే చేసి మీ మీ బిల్లులను తీసుకోవాలని అలా కాకుండా దౌర్జన్యాలు చేస్తే ఎవ్వరు ఊరుకోరని మీ వెనుక బలం, బలగం ఉంటే మాతో ఇంకా ఎక్కువ బలం, బలగం ఉందని గుర్తించుకోవాలని గట్టిగా హెచ్చరించడం జరుగుతుంది అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్, బీజేవైఎం జిల్లా నాయకులు మధు యాదవ్, జంగిడి పురం కాలనీ ప్రెసిడెంట్ కురుమయ్య యాదవ్, యూత్ నాయకులు చందు యాదవ్, ఫోటోస్ స్టూడియో శీను, విజేత రాములు, వెంకటయ్య, సాయిబాబా, బాలస్వామి, నరేష్, యాదగిరి తోపాటు 40 మంది యువకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# దండోరా రథోత్సవ కరపత్రాలు విడుదల



తెలంగాణ కెరటం మెదక్ జిల్లా ప్రతినిధి : జులై,07,2024 నాడు రవీంద్ర భారతి హైదరాబాదులో నిర్వహించే మాదిగ దండోరా రథోత్సవాలను విజయవంతం చేయాలి నేడు నర్సాపూర్ చిల్డ్రన్ పార్క్ అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ ఎం ఆర్ పి ఎస్ నర్సాపూర్ మండల అధ్యక్షులు జమునగాల్ల కుమార్ మాదిగ ఆధ్వర్యంలో ఎం ఆర్ పి ఎస్ కరపత్రాలు విడుదల చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో ఎం ఎస్ ఎఫ్ మెదక్ జిల్లా కన్వీనర్ మశివానోళ్ల నాగరాజు మాదిగ, సాగర్ మాదిగ, చంద్రకాంత్ మాదిగ, మోహన్,దశరథ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.


# డెంగ్యూ వ్యాధిని నిర్మూలిద్దాం





తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 2: డెంగ్యూ వ్యాధిని నిర్మూలిద్దాం పరిగి పట్టణాన్ని కాపాడుకుందాం కౌన్సిలర్ అర్చన రవి కుమార్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురేందర్ కమిషనర్ వెంకటయ్య తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య, పురపాలక శాఖ ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ దినోత్సవ సందర్భంగా పరిగి పురపాలక సంఘ పరిధిలో గల 2వ వార్డులో డెంగ్యూ వ్యాధిపై అవగాహన కల్పిస్తున్న కమిషనర్ వెంకటయ్య కౌన్సిలర్ అర్చన రవి కుమార్ మాజీ మార్కెట్ చైర్మన్ సురేందర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిగి పట్టణాన్ని పరిశుభ్రంగా కాపాడుకుందాం దోమలు, కీటకాలను యాంటీ లావ్వ , మరియు బ్లీచింగ్ పౌడర్ ద్వారా పురాతన పరికరాలలో నీటి నిల్వ ఉండే ప్రదేశాలలో స్ప్రే ద్వారా నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది రఘు, ఆశ వర్కర్లు పురపాలక అధికారులు విజయ లక్ష్మి, ఆగయ్య, వీరేష్ మెక్మా సిబ్బంది ఆయా కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ కెరటం కౌడిపల్లి ప్రతినిధి జులై 2 మరణించిన రైతు కుటుంబానికి బి ఆర్ఎస్ పార్టీ బీమా చెక్కు ఎమ్మెల్యే



తెలంగాణ కెరటం కౌడిపల్లి ప్రతినిధి జులై 2: మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం, కొట్టాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కొడగన్ల ప్రభాకర్ ప్రమాదవశాత్తు 3 నెలల క్రితం మరనించడం జరిగింది, బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వంలో భాగంగా మృతుని భార్య కరుణకి ?200000/రెండు లక్షల రూపాయల చెక్కును నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి అందజేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మన్సూర్, జెడ్పీటీసీ కవిత అమర్ సింగ్,మండల పార్టీ అధ్యక్షులు సార రామా గౌడ్, ఎల్లమయ్య, గుంజరి ప్రవీణ్,స్వప్న కిషోర్ గౌడ్, బెంది రమేష్, బాకీ పద్మయ్య, సార ప్రతాప్ గౌడ్, రవిసాగర్,నర్సాపూర్ పట్టణ మున్సిపల్ వైస్ ఛైర్మెన్ నయీం ఉద్దీన్, సత్యం గౌడ్, తొంట వెంకటేష్ , సూరారం నర్సింలు,షేక్ హుస్సేన్, మహమ్మద్,రింగుల ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు. మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం, కొట్టాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కొడగన్ల ప్రభాకర్ ప్రమాదవశాత్తు 3 నెలల క్రితం మరనించడం జరిగింది, బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వంలో భాగంగా మృతుని భార్య కరుణకి ?200000/రెండు లక్షల రూపాయల చెక్కును నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి అందజేశారు, ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు

# ముదిరాజ్ మత్స్యకారులను ఆదుకోండి - శివ ముదిరాజ్



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా ప్రతినిధి 2: హైద్రాబాదులోని మాసబ్ ట్యాంక్ దగ్గర గల మత్స్యశాఖ కమిషనర్ ప్రియాంక గారిని ముదిరాజ్ చైతన్య వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు కలిసి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా నాలుగు ప్రధానమైన అంశాలను చర్చించడం జరిగింది. 1. గత ప్రభుత్వ హయాంలో జరిగిన చేపపిల్లల పంపిణీ మరియు ప్రస్తుత టెండర్ల విషయంపై సమీక్ష చేసి తగు చర్యలు తీసుకోవాలని,
2. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ముదిరాజులకు రావాల్సిన సంక్షేమ పథకాలను కొందరు మధ్యవర్తులుగా వ్యవహరించి , వాటిని తప్పుదోవ పట్టిస్తూ, నిజమైన అర్హులకు కాకుండా దళారులకు చెందేలా చేస్తున్నారు. కావున పైరావిల పట్ల జాగ్రత్తలు వహించి నిజమైన అర్హులకు లాభం చేకూరేలా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.
3. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలకు మరియు చేపల టెండర్లు మరియు ఇతర ప్రభుత్వ పరమైన అంశాలను సామాన్య ముదిరాజులకు అర్థం అయ్యేవిధంగా తెలుగు భాషలో జీవోలు విడుదల చేయడంతో పాటు వాటిని పబ్లిక్ డొమైన్ లో పెట్టాలని కోరడం జరిగింది.
4. మత్స్యకారుల సంక్షేమం మరియు అభివృద్ధికి సంబంధించిన నూతన పథకాల అమలు వంటి అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లసిందిగా కోరడమైనది.

# ఆత్మీయ వీడ్కోలు సమావేశం లో నిజాంపేట జెడ్పిటిసి సభ్యుడు పంజా విజయ్ కుమార్ ను ఘనంగా సన్మానం.




తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జులై 2: మెదక్ జిల్లా నిజాంపేట్ జెడ్పిటిసి సభ్యుడు, బిజెపి మెదక్ నియోజక వర్గం ఇన్చార్జి పంజ విజయ్ కుమార్ కి, మెదక్ జెడ్పి చైర్ పర్సన్ హేమలత శేఖర్ గౌడ్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సన్మానం అందచేయటం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎమ్మెల్సీ సేరి సుభాష్ రెడ్డి, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావులు, జిల్లాలోని జెడ్ పి టి సి సభ్యులు, ఎంపీపీలు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.మెదక్ జెడ్పి చైర్ పర్సన్ హేమలత శేఖర్ గౌడ్ లకు పదవీ విరమణ ఆత్మీయ వీడ్కోలు సంధర్భంగా నిజాంపేట్ జెడ్పిటిసి సభ్యుడు, బిజెపి,మెదక్ నియోజక వర్గం ఇన్చార్జి పంజ.విజయ్ కుమార్ గౌరవ సన్మానం చేయటం జరిగింది. పంజా విజయ్ కుమార్ తో పాటు నాయకులు సిద్ధరాం రెడ్డి, నిజాంపేట్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పంజ. బాబు, జి పి స్వామి, భరత్ కుమార్,,శంకర్ గౌడ్, ప్రసాద్, దీపక్ లు ఉన్నారు.

# నీట్ విద్యార్థుల సమస్యపై ప్రధాని మోడీ స్పందించకపోవడం సిగ్గుచేటు ఎన్ టి ఏ ను రద్దు చేయాలి

## – ఎల్లుండి (04-07-2024) రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థలు బంధ్
## – ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సంతోష్



తెలంగాణ కెరటం మెదక్ జిల్లా ప్రతినిధి :- ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నీట్ సమస్యతో 24 లక్షల విద్యార్థులు వారి భవిష్యత్తు చిక్కుల్లో పడింది అని ఆవేదన చేందుతుంటే కనీసం దేశ ప్రధాని స్పందించకపోవడం సిగ్గుచేటు, భారత దేశ ప్రజలు ప్రధానిగా మూడోవ సారి ఎన్నుకుంటే కనీసం ప్రజల సమస్యలను ఎలాగూ పట్టించుకోరు, విద్యార్థులపై కూడా అదే చిన్న చూపు చూడడం బాధాకరం అని ఆయన అన్నారు. వైద్య విద్యలో ఇంత పెద్ద అవినీతి జరగడం దీనిలో అధికారుల పాత్ర కూడా ఉంది అని వారిపైన కఠిన మైన చర్యలు తీసుకోవాలి. సీబీఐతో విచారణ జరిపించడం కాదు దానిపైన ప్రజలకు, విద్యార్థులకు పూర్తిగా నమ్మకం కోల్పోయింది. సుప్రీం కోర్టు పరిధిలో నీట్ పరీక్ష అవకతవకలపై న్యాయ విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా కరీంనగర్ ఎంపీ కేంద్రమంత్రి బండి సంజయ్ నీట్ విద్యార్థులపై స్పందించకపోవడం ఏమాత్రం కూడా విద్యార్థులు సహించబోరని, పదోవ తరగతి ప్రశ్నపత్రం లికేజ్ లో జరిగినపుడు బండి సంజయ్ విద్యార్థులకు లక్ష రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కానీ ప్రస్తుతం దేశం మొత్తం నీట్ సమస్య వినపడుతున్న ఏమాత్రం కూడా సోయిలేనట్టు వ్యవహరిస్తున్న బండి సంజయ్ కి తప్పకుండా విద్యార్థులు బుద్ధి చెప్తారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షా మళ్లీ నిర్వహణ చేయాలని అన్నారు ఎన్ టి ఏ రద్దు చేయాలని డిమాండ్ చేశారు నష్టపోయిన విద్యార్థులకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షా లీకేజీ నిరసనపై ఎల్లుండి రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థలు బంద్ కు నిర్వహిస్తున్నామని యాజమాన్యాలు సహకరించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో నర్సాపూర్ డివిజన్ నాయకులు మహేందర్, రాజు, కుమార్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు,దొంగ ఓట్లతో గెలిచినా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి శిగ్గుతో తల వంచుకోండి.!!

## – టీపీసీసీ అధికార ప్రతినిధి పల్లె రామచంద్ర గౌడ్ ఆరోపణ.




తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జులై 2: గతంలో మీరు అధికారంలో వున్నప్పుడు విద్యార్థి, నిరుద్యోగుల బ్రతుకులను రోడ్డుపాలు చేసి మళ్ళీ ఇప్పుడు వాళ్ళ గురించి మాట్లాడుతున్నారు అంటే ఇంతకన్నా దౌర్భాగ్యం మరొకటి ఉండదు,గతంలో కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి బోడ సునీల్నాయక్ పురుగుల మందు త్రాగుతు నాచావుకు కారణం సీఎం కెసిఆర్ యే అని సచ్చిపోతే అప్పుడు మీరు ఏడ పండుకున్నారు?ఆ కుటుంబానికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు,పదిలక్షల రూపాయల పరిహారం మరియు ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇస్తామని ఏ ఒక్కహామీ నిరవేర్చలేదు ఇప్పుడు నిరుద్యోగుల గురించి మాట్లాడటానికి శిగ్గు శెరం ఉండాలి.గ్రూప్ 2 పరీక్ష ప్రతిసారి వాయిదా వేస్తున్నారని కలత చెంది ఉరివేసుకొని సచ్చిపోయిన వరంగల్ దుగ్గొండి కి చెందిన ప్రవళిక కుటుంబానికి ఏం న్యాయం చేశారు.బిస్వాల్ కమిటీ ఇచ్చిన రిపోర్ట్ ప్రకారం 1,92,000 ప్రభుత్వ ఉద్యోగాలు ఎందుకు భర్తీ చేయలేదు? 2018 ఎన్నికల సమయంలో నిరుద్యోగులకూ నెలకు 3016/- భృతి ఇస్తామని మోసం చేసిన దొంగలు మీరు కాదా?మీరు టి ఎస్ పి ఎస్సీ ద్వారా ఏ పరీక్షను అయిన లీకులు లేకుండా వాయిదా వేయకుండా నిర్వహిస్తున్నారా అని టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లెజితేందర్ గౌడ్ అన్నారు.

# జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

- అధికారుల కృషి ప్రజాప్రతినిధుల సమన్వయం తోనే మరింత అభివృద్ధి..
- జిల్లా పరిషత్ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి అధ్యక్షతన..



మేడ్చల్ మల్కాజిగిరి / కలెక్టరేట్, జులై 2 (తెలంగాణ కెరటం): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు నడిపేందుకు కృషి చేయడంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు ముందున్నారని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పరిషత్ చైర్మన్ శరత్ చంద్రరెడ్డి కొనియాడారు. మంగళవారం రోజున మేడ్చల్ జిల్లా లో జడ్పీటిసి, ఎంపీపీ పదవీకాలం ముగుస్తున్నందున జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా పరిషత్ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే మల్లారెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ దిలీప్ కుమార్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా






పరిషత్ చైర్మన్ మాట్లాడుతూ జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి పదంలో ముందుందన్నారు. అధికారుల కృషి ప్రజాప్రతినిధుల సమన్వయంతో అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేసేందుకు తోడ్పడ్డారని అదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో కూడా అధికారులు, ప్రజాప్రతినిధులు కొనసాగించాలని జిల్లా పరిషత్ చైర్మన్ శరత్ చంద్ర రెడ్డి కోరారు. జిల్లాలో పనిచేసిన అధికారులందరి సహాయ సహకారాలు ఉన్నందున మండల, గ్రామస్థాయిలో ప్రజలకు సేవలు అందించడంలో అధికారుల కృషి మరవలేదని కొనియాడారు. ఈ ఐదు సంవత్సరాలలో ప్రతి గ్రామంలో వ్యవసాయం, రోడ్లు, వైకుంఠధామాలు, కరెంటు, నర్సరీలు, డంపింగ్ యార్డు వంటి మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని అన్నారు.

సహకరించిన ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, పత్రికా ప్రతినిధులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ సందర్భంగా పదవీకాలం పూర్తి చేసుకుంటున్న జడ్పీటిసి,ఎంపీపీ లను జిల్లా పరిషత్ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ఘనంగా శాలువా, మెమొంట్ లతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఘన సన్మానం

తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: బిజెపి పట్టణ అధ్యక్షులు బచ్చురాము జిల్లా పరిషత్ చైర్మన్ లోక్నాథ్ రెడ్డి శ్రీశైలం శాలువాతో సన్మానం చేసినారు. డిప్యూటీ తహసిల్దార్ గా 1995లో గోపాలపేట చిన్నప్పటినుండి పెదరికంలో కూడా లెక్క చేయకుండా విద్యా ను విద్యాభ్యాసాన్నిచదువుకొని అనేక చిన్నతనంలో చదువులో ర్యాంకులు సాధించినారు. పెబ్బేరు మండలంలో మండలంలో 2000ల సంవత్సరంలో పెబ్బేరు మండలంలో తహసిల్దార్ గా, అనంతరం కొండనాగుల, ఘనపూర్, కొత్తకోట మండలాలలో చేశారు. నారాయణపేటలో ఆర్డీవో గా, మహబూబ్నగర్లో డిప్యూటీ కలెక్టర్గా, గద్వాల నాగర్ కర్నూల్ లో అడిషనల్ కలెక్టర్ గా చేసి రిటర్మెంట్ అయ్యారు. పంజాబ్ తమిళనాడులో కూడా ఎలక్షన్ ఇంచార్జ్ బాధ్యతలు నిర్వర్తించారు. దానితోపాటు బ్లడ్ డొనేషన్ 46 సార్లు చేయగా ఆరుసార్లు గోల్డ్ మెడల్ వచ్చింది. బ్లడ్ డొనేషన్ క్యాంపు ల కొరకు 80 సార్లు క్యాంపెనింగ్ చేయడం జరిగింది. వారు అడిషనల్ కలెక్టర్ గా రిటర్మెంట్ అవుతున్న సందర్భంగా బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షులు ఆయనకు ఘనంగా సన్మానించడం జరిగింది. వారు



యొక్క ఆదర్శాలను తీసుకొని ప్రతి ఒక్కరు చిన్నతనంలో చదువుకొని సమాజసేవలో చేయాలని పిలిపించడం జరిగింది. వారు సంతోషంగా ఉండాలని పదిమందికి ఆదర్శంగా ఉండాలని సమాజం కొరకు సేవ చేయాలని వారి కుటుంబంతో సహా సంతోషంగా ఎల్లవేళలా ఆరోగ్యంగా ఉండాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ఓబిసి అధికార ప్రతినిధి శ్రీశైలం, వనపర్తి మాజీ కౌన్సిలర్ బిజెపి ఏ సీతారాములు, సుమిత్రమ్మ, బండారు కుమార్ , స్వామి, విజయ్ సాగర్, రాయన్న, బక్క శీను తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో తాగునీరు, మరుగుదొడ్లు వంటి కనీస మౌలిక సౌకర్యాలు తప్పనిసరిగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి...

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.



తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సౌకర్యాల ఏర్పాట్ల పై జిల్లా సంక్షేమ శాఖ, పంచాయతీ రాజ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల్లో ఎక్కడెక్కడ మరుగుదొడ్లు, తాగునీటి వసతి అవసరం ఉందో గుర్తించి వాటిల్లో వేగంగా నిర్మాణాలు ప్రారంభించాలని పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి స్పందిస్తూ 154 అంగన్వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు, 50 కేంద్రాల్లో తాగునీటి వసతి, 10 కేంద్రాల్లో అప్గ్రేడషన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు.

ఆయా కేంద్రాల్లో వెంటనే పనులు ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా, జిల్లాలోని ప్రభుత్వ బడుల్లో కొనసాగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను వారం గడువులోపు పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. వేగవంతంగా, నాణ్యతగా పనులు పూర్తి చేయాలన్నారు. సమావేశంలో జిల్లా సంక్షేమాధికారి లక్ష్మి బాయి, పంచాయతీ రాజ్ కార్యనిర్వాహక ఇంజనీర్ మల్లయ్య, సీడీపీఓ లు, సూపర్ వైజర్లు, ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం.



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జులై 2: నిరుద్యోగుల సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి - రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉదయ్, కిరణ్, ప్రశాంత్ లు అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపుమ కేంద్రంలో ఆఫీస్ ముందు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సందర్భంగా మెదక్ జిల్లా నాయకులు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడు నెలలుగా వస్తున్న ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదు. మెగా డీఎస్సీ వేస్తామని చెప్పి 11వేల ఉద్యోగాలు వేయడం సిగ్గుచేటు,గతంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించిన కాంగ్రెస్ ప్రభుత్వం వారు విడుదల చేసిన పోస్టులనే భర్తీ చేసే ప్రయత్నం చేస్తున్నారు దీన్ని ఎబివిపి తీవ్రంగా ఖండిస్తుంది గత ప్రభుత్వం ఉద్యోగాలు ఈయన కారణంగా గద్దె దింపినటువంటి ఈ యొక్క యువతకు ఈ ప్రభుత్వం కూడా మొండి చేయి చూపిస్తుంది కాబట్టి ఖాళీగా ఉన్న 24 వేలకు పైగా పోస్టులను మెగా డీఎస్సీ పేరుతో విడుదల చేయాలి. గ్రూప్ వన్ ప్రిలిమ్స్ 1:100 అభ్యర్థులను శాసిస్ట్ చేస్తామని చెప్పి, అదేవిధంగా జాబ్ క్యాలెండర్ ను ఏర్పాటు చేస్తామని మాయమాటలు చెప్పి నిరుద్యోగులను మోసం చేస్తున్నారు. గ్రూప్-2, గ్రూప్- 3 పోస్టులను పెంచాలని, రెండు లక్షల ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రానున్న రోజుల్లో ఇవి పెద్ద ఎత్తున ఉద్యమిస్తానని చెప్పి రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఖాళీగా ఉన్న 25 వేల పోస్టులతో మెగా ని వెంటనే ప్రకటించాలి. ఖాళీగా ఉన్న 2 లక్షల ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలి- గ్రూప్ 1 ప్రిలిమ్స్ లో 1:100 అభ్యర్థులను షార్ట్ లిస్ట్ చేయాలి.- తరహాలో జాబ్ క్యాలెండర్ ను విడుదల చేయాలి. గ్రూప్ -2, గ్రూప్ -3 పోస్టులు పెంచాలి. ఈ కార్యక్రమంలో నాయకులు సాయి ప్రదీప్ శశాంక్ శరత్ భరత్ తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఏబీవీపీ, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లోమాదిగ రాజకీయ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు బి.ఎన్.రమేష్ ఆధ్వర్యంలో కరపత్రాలు ఆవిష్కరణ



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 2: కామారెడ్డి జిల్లాలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మాదిగ రాజకీయ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు బి.ఎన్.రమేష్ మాదిగ ఆదేశాల మేరకు హలో మాదిగ చలో ఈద్ ముడి ప్రకాశం జిల్లా కు తల్లి రావాలని కరపత్రాలు చేయడం జరిగింది. ఏబిసిడి రిజర్వేషన్ వర్గీకరణ సాధనకై ఎమ్మార్పీఎస్ స్థాపించి 30 సంవత్సరాల సందర్భంగా మాదిగల మహా జాతరకు తరలిరావాలని పిలుపునివ్వడం జరిగింది. నూతనంగా ఏర్పడిన కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు ఏబిసిడి బిల్లును వచ్చే పార్లమెంటులో సమావేశాలలో చట్టబద్ధత కలిగించాలని డిమాండ్ చేస్తున్నాం మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ రాజకీయ రిజర్వేషన్ కొరకు రాజులేని పోరాటం చేద్దాం బి ఎన్ రమేష్ మాదిగ నాయకత్వం వర్ధిల్లాలి జాతీయ మాదిగ రాజకీయ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ జాతీయ మహాజన పోరాట సమితి ఎం పి ఎస్ కామారెడ్డి జిల్లాలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో అన్న ఇచ్చిన ఆదేశాల మేరకు కరపత్రం రిలీజ్ చేయడం జరిగింది జిల్లా అధ్యక్షులు చిట్యాల సాయన్న మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆరు బాగయ్య మాదిగ మాట్లాడుతూ అరుపెరగని పోరాటం 30 సంవత్సరాలుగా ఏబిసిడి వర్కర్ల కోసం చేస్తూనే ఉంది కాబట్టి ఇప్పుడైనా కొత్తగా ఏర్పడిన ప్రభుత్వాలు రాజ్యాంగంలో పొందుపరిచిన ఏ బి సి డి వర్గీకరణ న్యాయమైన డిమాండ్ కాబట్టి అసెంబ్లీలను బిల్లు పెట్టి పాస్ చేపియాలని మాది రాజకీయ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేస్తుంది. ఈ వర్గీకరణ ఉద్యమంలో ఎంతోమంది ప్రాణ త్యాగాలు చేశారు.

ఇప్పుడైనా ఈ ప్రభుత్వాలు నామైన పోరాటం కాబట్టి ఈ వరికరణ బిల్లును వెంటనే బిల్లును పా చేపించి ఆ బలిదానాలైనా అమరవీరులకు ఆత్మ శాంతి కలగాలని కోరుతున్నాం లేని పక్షాన మాదిగ రాజకీయ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ వర్గీకరణ చేయకపోతే చాలా ఉద్రకేత చేస్తామని మేము డిమాండ్ చేస్తున్నాము. కామారెడ్డి జిల్లాలో కరపత్రాలు రిలీజ్ చేయడం జరిగింది ఎమ్మార్పీఎస్ నాయకులు మహిళా జిల్లా అధ్యక్షులు ఎం బాలమణి రాజమణి కొత్తూరు గంగయ్య కోటి అశోక్ ఆర్ చిన్న రాజయ్య లింగంపేట మండల అధ్యక్షులు ఆర్ సాయిలు పి సాయిలు కరపత్రాలు రిలీజ్ చేయడం జరిగింది. జై భీమ్ జై మాదిగ జై జై మాదిగ కామారెడ్డి జిల్లా

# భక్తిరత్న జాతీయ పురస్కారాన్ని తల్లిదండ్రులకు అంకితమిచ్చి

## - తన ప్రేమను చాటుకున్న రామకోటి రామరాజు



తెలంగాణ కెరటం గజ్వేల్ డివిజన్ ప్రతినిధి జూలై 02: 25 సంవత్సరాల నుండి చేస్తున్న అధ్యాత్మిక కృషి పట్టుదలకు గాను భక్తిరత్న జాతీయ పురస్కారం పొందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు తన జన్మకు కారణమైన కన్న తల్లిదండ్రులకు అంకితమిచ్చాడు. ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ నేను ఉన్నత శిఖరాలకు ఎదిగానంటే దానికి మూల కారణం నాకు జన్మనిచ్చిన తల్లిదండ్రులే అని అన్నారు. ఎన్ని కష్టాలోచ్చిన రామనామాన్ని వదలకు అని ఉపదేశించిన నా మొదటి దైవాలు నా తల్లిదండ్రులే అన్నారు. అందుకే ఈ భక్తిరత్న జాతీయ పురస్కారాన్ని నా తల్లిదండ్రులకే అంకితం అన్నారు. తన కుటుంభ సభ్యులతో భక్తిరత్న వచ్చిన సందర్భంగా ఆనందాన్ని పంచుకున్నారు. ప్రొద్దున లేవగానే నా తల్లిదండ్రుల పాదాలకు నమస్కరించి పనులు ప్రారంభిస్తానని, తల్లిదండ్రుల ఆశీస్సులు ఉంటే ప్రపంచంలో సాధించనిది ఏది లేదన్నారు. కనిపించే దైవాలు తల్లిదండ్రులే అని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

# పది ఎకరాల లోపు ఉన్న వారికి అది కూడా సాగు చేస్తున్న వారికి మాత్రమే రైతుబంధు...





తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 2: పది ఎకరాల లోపు ఉన్న వారికి అది కూడా సాగు చేస్తున్న వారికి మాత్రమే రైతుబంధు అందించాలని ఏకగ్రీవ తీర్మానం గతంలో కాంగ్రెస్ పార్టీ అందించినట్టు వ్యవసాయ పనిముట్లు సబ్సిడీతో కూడిన యంత్రాలు అందించాలి

కామారెడ్డి జిల్లా బిక్నూర్ మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ కార్యవర్గం ఏకగ్రీవ తీర్మానం కామారెడ్డి నియోజకవర్గం లోని బిక్నూర్ మండల ఎంపీపీ కార్యాలయంలో ఇరిగేషన్. (ఆర్ డబ్ల్యూ ఎన్) వైద్యాధికారులు విద్యాధికారులు విద్యుత్ అధికారులతో ఎంపీపీ గాల్ రెడ్డి గారి అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పాల్గొన్నారు

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలి షబ్బీర్ మాట్లాడుతూ .. రైతుబంధు10 ఎకరాల లోపు ఉన్నవారికి వ్యవసాయం చేస్తున్న వారికి ఇవ్వాలని రైతుబంధు పై రాష్ట్రంలోనే మొదటిసారిగా కామారెడ్డి నియోజక వర్గంలో ఏకగ్రీవ తీర్మానం చేసిన రెండవ మండల పరిషత్ ప్రజా ప్రతినిధులకు నాయకులకు ధన్యవాదాలు

# ప్రభుత్వం సకాలంలో పెన్షన్లు అందించాలి

## - ఎమ్మెస్ ఎఫ్ ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు జాలని బలరాం మాదిగ



తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి జూలై 02: దేశ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా సేవకుడిగా ఇంటింటికి పెన్షన్ లో భాగంగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వం వల్ల రాష్ట్రనికి ఆర్థిక భారం ఉన్నప్పటికిని మంద కృష్ణ మాదిగ డిమాండ్ మేరకు వృద్ధులు,వితంతువులు,వికలాంగుల ప్రక్షాళ దిన జనాభాంధవుడుగా ప్రస్తుత పరిస్థితుల్లో ఆదుకోవడం హర్షించదగ్గ విషయమని ఎమ్మెస్ ఎఫ్ ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు జాలని బలరాం మాదిగ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం మాత్రం గత ఏడు నెలలుగా లబ్ధిదారులకు సకాలంలో పెన్షన్ ఇవ్వకపోవడం చాలా దారుణమని,ఇకనైనా సీఎం రేవంత్ రెడ్డి కళ్ళు తెరిచి,సకాలంలో పెన్షన్స్ అందించాలని,తన ఎన్నికల ముందు చేసిన వాగ్దానం ప్రకారం అన్ని రకాల పెన్షన్స్ పెంచాలని విజ్ఞప్తి చేస్తూ, డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు.

## మెడిసిటీ హాస్పిటల్ మేడ్చల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం.





తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూలై 2: 02-07-2024,సోమవారం రోజున గ్రామం మెదక్ ,నందు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడము జరిగినది. ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలు మరియు కంటి పరీక్షలతోపాటు, చెవి, ముక్కు, గొంతు ,వరిబీజము, బీజకుట్టు, గడ్డలు,కనతులు, థైరాయిడ్ గడ్డలు, గర్భ సంచికి సంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చర్మ సమస్యలు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలు చూసి మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో 105 మందికి షుగర్, బీపీ, టెస్టులు చేయడం జరిగినది,ఆపరేషన్ అవసరము ఉన్న వాళ్ళ 30 మందిని రిఫర్ రాయడం జరిగింది. వీరిని మెడిసిటీ హాస్పిటల్ కు తరలించి ఉచిత ఆపరేషన్లు చేయడం జరుగుతుంది. ఈ వైద్య శిభిర కార్యక్రమంలో మెదక్ గజిల్లా లయన్స్ క్లబ్ వి దామోదర్ రావమరియు రెడ్ క్రాస్ సొసైటీ రాజశేఖర్ రెడ్డి డాక్టర్లు ,సూర్య ఇతిహాస్, రాధాకృష్ణ, ప్రణతి, గీతిక కార్తిక్ మార్కెటింగ్ ఇంచార్జి కుమారస్వామి, సంజయ్ బాబు, సత్యనారయణ,నాగార్జున, సంధ్య లు పాల్గొనడం జరిగింది.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన రాందాస్ గౌడ్



తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి జూలై 02: సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చేబర్తి గ్రామానికి చెందిన పాలే యాదమ్మ గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం ఉదయం మరణించింది. విషయం తెలుసుకున్న వంటిమామిడి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బబ్బురి రాందాస్ గౌడ్ సోమవారం రోజు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

అనంతరం బాధిత కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం కీర్తి కనకయ్య గత సంవత్సరం ఒక ప్రైవేట్ కంపెనీలో సెక్యూరిటీ గార్డ్ గా పనిచేస్తూ ఉండగా కంపెనీలో గొడవ జరుగుతుండగా ఆపడానికి వెళ్లిన తనకు తలపై ఇనుప రాడ్డు తలగగా సంవత్సరం నుండి కోమాలోకి వెళ్లాడు. గాయపడ్డ కీర్తి కనకయ్యను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. వారితో పాటు స్థానిక మాజీ సర్పంచ్ ఎర్రబాగు అశోక్,గ్రామ రైతు సమన్వయ కమిటీ మాజీ అధ్యక్షులు జాలని బాల్ నర్సయ్య, మాజీ వార్డు సభ్యులు కొండ గాలేష్,నాయకులు యాదగిరి,కొండ యాదగిరి,పాలే నాగరాజు,ద్యాకం బాల్ నర్సయ్య, ఎలిమల రాజు,యువకులు మల్లేష్,కృష్ణ తదితరులు ఉన్నారు.

## జిల్లాలో 30, 30 (ఎ) పోలీసు యాక్ట్ అమలు జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్.



తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి: జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని ఈ నెల రోజుల ( జులై 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని లిజిల్లా ఎస్.పి. శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ లి ఒక ప్రకటనలో తెలిపారు. కావున దీని ప్రకారం పోలీసు అధికారులకు ముందస్తు అనుమతి లేకుండా జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిదులు, వివిధ సంఘాలు ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు. అలాగే ప్రజల శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రజా ధనానికి, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని ఎస్పీ తెలిపినారు. ఎలాంటి అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరీత కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

## ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్లకు 15 వేలు జీతం ఇవ్వాలి..



తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి: మఖ్తల్ పట్టణంలోని ప్రైవేటు స్కూల్ బస్ డ్రైవర్ల యూనియన్ ఐఎఫ్ టీయూ... ఆధ్వర్యంలో బస్ డ్రైవర్ లందరూ మార్కెట్ గంజ్ ఆవరణలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ బస్ డ్రైవర్లు చాలీ చాలని జీతంతో ఇబ్బందులు పడుతున్నారని, తమ జీతం కనీసం 15 వేలకు పెంచాలని అన్ని స్కూల్ యాజమాన్యాలను డిమాండ్ చేస్తూ వినతి పత్రం అందించాలని నిర్ణయించారు. గత కొన్నేళ్లుగా తమ జీతాలు పెంచాలని కోరినా అమల్లోకి రాలేదని, మరోవైపు నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగాయని, తమ జీతం కనీసం 15 వేలు చేయాలని కోరారు. సమావేశంలో ఐఎఫ్ టీయూ అధ్యక్షుడు కిరణ్, సభ్యులు ఈసరి రమేష్, అనిల్, గోవింద్, విజయ్ భాస్కర్ రెడ్డి, భీమయ్య, రామన్ గౌడ్, వెంకట్ రెడ్డి, రాఘవేందర్, కనకరాజు, వద్వాట్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# జులై4న జరిగే రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ విజయవంతం చేయండి

**- ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్,పి డి ఎస్ యు విద్యార్థి సంఘాల పిలుపు.**



తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: వనపర్తి జిల్లా కేంద్రంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ,ఏఐఎస్ఎఫ్,పి డి ఎస్ యు విద్యార్థి సంఘాల సమావేశంలో ఈ నెల 4న జరిగే రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్ జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.ఆది,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరేష్,పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు వెంకటేష్ పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అసమర్ధ ఎన్ టి ఏ ను రద్దు చేయాలని,కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేసి, ఇటీవల నెట్, నీట్ పరీక్షలు రాసి, నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని,పి. హెచ్. డి అడ్మిషన్ల కోసం ఇటీవల ఆమోదించిన తప్పనిసరి నెట్ స్కోర్ విధానాన్ని వెనక్కి తీసుకోవాలని,ఐఐటీ ముంబై నుండి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వరకు విద్యార్థి సంఘం నేతలపై అక్రమ కేసులు, నిర్బంధాలు యూనివర్సిటీలోనూ స్వేచ్ఛ,వ్యక్తీకరణ ప్రజాస్వామ్య అణిచివేత చర్చలను ఆపాలని, పాఠశాలల మూసివేతను ఆపాలని, కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షల నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించాలని డిమాండ్ చేస్తూ జూలై 4న రాష్ట్ర వ్యాప్తంగా జరిగే విద్యాసంస్థల బందును జయప్రదం చేయాలని, విద్యాసంస్థల యాజమాన్యాలు స్వచ్ఛందంగా బందుకు సహకరించాలని ఈ బందులో విద్యార్థిని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు భరత్, సాయి,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపి ఎంపీటీసీలను సన్మానించిన



తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మేఘారెడ్డి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన సాధారణ సర్వసభ సమావేశంలో పాల్గొని మంగళవారంతో ఎంపీపీ ల పదవీకాలం ముగిసిన సందర్భంగా వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి కి బొకే ఇచ్చి శాలువా కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది. ఎంపీపీ నీ, ఎంపీటీసీలను శాలువా కప్పి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మ దేవేందర్ రెడ్డి సహకారంతో అమ్ముకున్న దొర.

మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పట్టణంలోని కస్మాన్ కుంట జాగ, భూమిని దేవేందర్ రెడ్డి పూర్తి సహకారంతోఅమ్ముకున్న దొంగ దొర దీనిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటే మీకేం పోతుంది. ఎవరైనా లబ్ధి పొందితే దాని గురించి మాట్లాడండి ఎవరు లబ్ధి పొందినరో వారికి లేని బాధ మీకు ఎందుకు మేము చట్టపరంగా చర్యలు తీసుకొని దానిపై పూర్తి విచారణ చేయాలని అడుగుతున్నాము. ప్రభుత్వ భూమిని అమ్ముకున్న దొంగ దొర నేను కోరేది చట్టపురాంగ చర్య తీసుకోవాలని చట్టం దాని పని అది చేసుకొని పోతుంది. దానిపై లబ్ధి పొందిన వాళ్లు మాట్లాడండి మీకు ఏమైనా లబ్ధి పొందుతూ దాని గురించి పట్టించుకోండి మేము చట్ట ప్రకారం పోతామని టిపిసిసి అధికార ప్రతినిధి పల్లె రామచంద్రాగౌడ్ అన్నారు.

## ప్రమాద భీమా చెక్కును అందజేసిన- వనపర్తి ఎమ్మెల్యే గౌరవ తూడి మేఘారెడ్డి



వనపర్తి: ఇంటివల శాఖపూర్ గ్రామానికి చెందిన నాగరాజు అనే రైతు అరోగ్యం బాగు లేక మరణించడం జరిగింది ఈరోజు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి శాఖాపూర్ గ్రామానికి చెందిన రైతు నాగరాజు భార్య ఈశ్వరమ్మ పేరుపై లిఎమ్మెల్యే మేఘా రెడ్డి 5,00,0000 రైతు భీమా చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమం లో వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, మాజీ డైరెక్టర్ రాములు,రామన్ గౌడ్,తోమాలపల్లి .రాము,రామకృష్ణ,తిరుపయ్య తదితరులు పాల్గొన్నారు.

## నల ప్రాంతానికి విచ్చేసిన మంత్రి సీతక్కకు ఘనంగా స్వాగతం పలికిన రాష్ట్ర మంత్రి జూపల్లి డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ,







తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 2): రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఎక్సైజ్ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఘనంగా స్వాగతం పలికారు. మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని అమ్రాబాద్ పదరా అచ్చంపేట మండలాల్లోని పలు గ్రామాల్లో వివిధ శాఖల అభివృద్ధి పనులను శంకుస్థాపన, ప్రారంభోత్సవాలకు ముఖ్యఅతిథులుగా నాగర్ కర్నూల్ జిల్లాకు విచ్చేసినందున నాగర్ కర్నూల్ జిల్లా మన్ననూర్ వనమాలిక గెస్ట్ హౌస్ వద్ద మంత్రులకు పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. మంత్రులు దినసరి అనసూయ సీతక్క, జూపల్లి కృష్ణారావు లకు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, స్థానిక శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ, డిఎఫ్ఓ రోహిత్ గోపిడి, వివిధ శాఖల అధికారులు పుష్పగుచ్ఛంతో ఆమెకు ఘన స్వాగతం పలికారు.

## నల్లమల ప్రాంతంలోని చెంచులతో ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేసిన మంత్రి సీతక్క.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 2): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలంలోని నల్లమల ప్రాంతంలో నివసిస్తున్న చెంచులతో మంగళవారం మంత్రి సీతక్క ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి సీతక్క చెంచులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ పోడు భూముల విషయమై గతంలో సాగు చేసుకుంటున్నా భూములను కొనసాగనియాలని కలెక్టర్ కు డిఎఫ్ఓలకు సూచించారు. కొత్తగా చెట్లనున్నరకి సాగు చేయవద్దని చెంచు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అడవిని కాపాడడంతో పాటు అడవి సంపదతో వనరులను సృష్టించుకోవాలని సూచించారు. చెంచు ప్రజలకు ఈ ప్రభుత్వ నాయకులైన ఇందిరా గాంధీ.నెహ్రూ లు, ఐటిడిఎల్ ఏర్పాటు ఎస్టీల గుర్తింపు పొడుగు భూమి సాగు చేసుకునే హక్కు చట్టం మరియు రిజర్వేషన్లు అనేక చట్టాలను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. నల్లమల్ల బిడ్డ ఆయన మన రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాంతం పై ప్రత్యేక శ్రద్ధతీసుకుంటున్నట్లు ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. గత ప్రభుత్వాన్ని నిర్లక్ష్యం వల్ల ఐటిడిఏలు వెనుకబాటుతనానికి గురయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. చెంచు ప్రజలకు సరైన వైద్యం, విద్య, ఆహారం, గృహం ఉండేలా ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు వృత్తిరీత్యా డాక్టర్లు అయిన వంశీకృష్ణ దంపతులు నల్లమల ప్రజలకు ఎంతో సేవ చేస్తున్నారని గుర్తు చేశారు. ప్రపంచవ్యాప్తంగా అంతరించిపోయే జాతుల్లో చెంచు జాతి కూడా ఉందని దాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. సామరస్యంగా సమస్యలను పరిష్కరించాలని సూచించారు చెంచులకు తమ భూముల్లో హార్టికల్చర్ విధానంతో పండ్లతోటల పెంపకాన్ని ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. తద్వారా అడవిని కాపాడుకోవడంతోపాటు చెంచుల జీవనోపాధి లభిస్తుందని తెలిపారు. నల్లమల ప్రాంతం చెంచుల అభివృద్ధి కోసమై ఎమ్మెల్యేలలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి సమస్యలు తీసుకువెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ గతంలో చెంచుల అభివృద్ధికి విద్యా వైద్యంపై అనేక సదుపాయాలు కల్పించినట్లు ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం చెంచుల సమస్య పరిష్కారానికి అనేక సమస్యలు మంత్రి దృష్టికి ఎమ్మెల్యే తీసుకొచ్చారు.

## విషాదం.. మృతదేహాలను చూసిన కానిస్టేబుల్ కు గుండెపోటు



యూపీ హత్రాస్ జిల్లాలో పెను విషాదం చోటుచేసుకుంది. అక్కడ సత్సంగ్‌లో జరిగిన తొక్కిసలాటలో వందకు పైగా భక్తులు మరణించారు. అయితే అక్కడి ఎటా మెడికల్ కాలేజీలో మృతదేహాలు నేలపై కుప్పలుగా పడి ఉన్నాయి. ఇక్కడికి క్విక్ రెస్పాన్స్ టీమ్లో అత్యవసర డ్యూటీ కోసం పోలీస్ కానిస్టేబుల్ రజనీశ్(30) హాజరయ్యాడు. అయితే అక్కడ పదుల సంఖ్యలో మృతదేహాలను చూసి తట్టుకోలేక గుండెపోటుకు గురై రజనీశ్ ప్రాణాలను వదిలాడు.

# కలెక్టర్ గారు ఒకసారి ఇటువైపు చూడాలి మీరు !

- కొనసాగుతున్న అక్రమ షెడ్ల నిర్మాణం
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు
- కలెక్టర్ అయిన చొరవ చూపాలని కోరుతున్న ప్రజలు



మేడ్చల్ మల్కాజిగిరి / కీసర, జూలై 2 (తెలంగాణ కెరటం): మేడ్చల్ మల్కాజ్గిరి, కీసర మండలం దమ్మాయిగూడ మున్సిపల్ లోని కుందన్ పల్లిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమసేడ్ల నిర్మాణాలు జరుగుతున్న మున్సిపల్ సిబ్బంది నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లా కలెక్టర్ అయిన దీనిపై దృష్టి పెట్టి ప్రభుత్వ స్థలాల్లో అక్రమ షెడ్ల నిర్మాణాలను ఆపే విధంగా మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని కుందన్ పల్లి ప్రజలు కోరుతున్నారు. అక్రమ సేడ్ల నిర్మాణంపై స్థానికులు మున్సిపల్ అధికారులకు తెలియజేస్తే నామమాత్రంగా నోటీసులు జారీ చేస్తూ యజమానుల నుండి అందిన కాడికి దండుకుంటున్నారని విమర్శలు సైతం వినిపిస్తున్నాయి?. దమ్మాయిగూడ మున్సిపల్ లోని ఆరవ వార్డుకు చెందిన కుందన్ పల్లి వెళ్లే ప్రధాన రహదారిలో అక్రమ సెడ్ల నిర్మాణం చేపడుతున్నారు. అక్రమ నిర్మాణం పై పలువార్లు మున్సిపల్ అధికారులకు తెలియజేసిన ఫలితం లేకుండా పోతుందని అక్రమ నిర్మాణదారుడికి మునిసిపల్ అధికారులు వత్తాసు పలకడం పై స్థానిక ప్రజలు పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణం వల్ల పక్కనున్న వారు ఇబ్బందులు పడడం, మునిసిపల్ కు రావలసిన ఆదాయాన్ని భారీ ఎత్తున కోల్పోతుందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..







### నెల నిండగానే మా వేతనాలు మాకు వస్తున్నాయి?

ఇక్కడ ఏమి జరిగినా మాకు సంబంధం లేదు నెల నిండగానే మా వేతనాలు మా ఖాతాలో జమ అవుతున్నాయి? అనే ధీమాతో మునిసిపల్ అధికారులు ఎక్కడ ఆక్రమణలు జరిగిన చర్యలు తీసుకోవడం లేదని, వీలైతే ఆక్రమణ చేసిన వారి నుండి ఏదో విధంగా తీసుకుంటున్నారని ఆరోపణలు సైతం వెల్లువెత్తుతున్నాయి?.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ షెడ్ల నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ ను స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# సారీ ఫంక్షన్కు హాజరైన మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్రెడ్డి



తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి: అశోక్ ప్రథమ పుత్రిక సారీ ఫంక్షన్ కు ముఖ్యఅతిథిగా హాజరైన మఖ్తల్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి,నర్వ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో నేడు కొత్తపల్లి గ్రామ నివాసి బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకుడు కొత్తపల్లి అశోక్ ప్రథమ పుత్రిక శారీ ఫంక్షన్ లో మక్తల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారితో పాటు నర్వ మండల బి. ఆర్. ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ శుభ సందర్భంగా చిన్నారిని వారి నిండు మనసుతో ఆశీర్వదించి కొత్తపల్లి అశోక్ కుటుంబ సభ్యులతో ముచ్చటించి వారి చిన్ని ఆతిథ్యాన్ని స్వీకరించారు.

ఇట్టి కార్యక్రమంలో నర్వ మండలం బి. ఆర్. ఎస్ పార్టీ అధ్యక్షులు వి. మహేశ్వర్ రెడ్డి,నర్వ పిఎసిఎస్ వైస్ చైర్మన్ ముమ్మాలి లక్ష్మన్న,నర్వ మండల బి. ఆర్. ఎస్ పార్టీ దళిత నాయకుడు దండు అయ్యప్ప,డాక్టర్ దండు శంకర్,లంకాల్ శ్రీకాంత్ రెడ్డి,రాంపూర్ శంకర్,నర్వ గ్రామ మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరావు,కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ రాజారెడ్డి,కల్వాల్ ఆంజనేయులు మొదలగు వారు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ భిక్నూర్ ఎంపీపీ కార్యాలయంలో మీడియా సమావేశం,








తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 2: హైకోర్టులో కేసీఆర్ కు చెంప దెబ్బ దేశంలో అందరూ సీఎంల కంటే ఎక్కువ కెసిఆర్ కు హైకోర్టు మొట్టికాయలు వేసింది నీట్ పరీక్ష లీక్ పై దున్నపోతుపై వర్షం పడ్డట్టు మోదీ కేంద్ర ప్రభుత్వం వైఖరి 24 లక్షల మంది విద్యార్థులు రోడ్డున పడ్డ నిర్లక్ష్య వైఖరిలో మోడీ ప్రభుత్వం పార్లమెంటులో రాహుల్ గాంధీ చారిత్రాత్మక ప్రసంగం పాదయాత్రతో రాహుల్ దేశ ప్రజల కష్టాలు ప్రత్యక్షంగా చూశారు

వారి సమస్యలపై చలించి రాటుదేలి వారికోసం పార్లమెంట్ లో కేంద్ర ప్రభుత్వం నియంత మోదిపై పోరాడుతున్నారు రాజకీయ లబ్ధి కోసం ఎన్నికలు దగ్గర పడడంతో నాణ్యత లేని నిర్మాణాలతో కాలేశ్వరం అయోధ్య రామాలయం నిర్మాణము కాలేశ్వరం కుంగుతుంది రామాలయం ఊరుస్తుంది ఆగమేగాలతొ వేల కోట్లతో నిర్మించిన మోడీ కేసీఆర్ రాహుల్ గాంధీ పార్లమెంటు ప్రసంగంతో దేశవ్యాప్తంగా ప్రశంసలు హింస విద్వేషాలతో బిజెపి రాజకీయాలు దేశ ప్రజలను విభజిస్తున్నారు ఒకేసారి కాదు ఏడాది పాటు 49 ఎమ్మెల్యేలు ఎంపీలు ఎమ్మెల్సీలను చేర్చుకున్న టిఆర్ఎస్ ఎమ్మెల్యేల

# జిల్లా అభివృద్ధికి అన్నిశాఖల అధికారులు సమన్వయం మరువలేనిది.

## - జడ్పీ సర్వసభ్య సమావేశంలో జడ్పీ చైర్ పర్సన్ హేమలత శేఖర్ గౌడ్.





తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జులై 2: అన్ని శాఖల అధికారులు సమన్వయంతో జిల్లా అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసినవని జడ్పీ చైర్ పర్సన్ హేమలత శేఖర్ గౌడ్ అన్నారు. సర్వసభ్య సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో జడ్పీ చైర్ పర్సన్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ హేమలత శేఖర్ గౌడ్ మాట్లాడుతూ జిల్లా పరిషత్ సభ్యుల కాలపరిమితి ముగిసిన కూడా ప్రజల సమస్యలపై ప్రభుత్వ అధికారుల సమన్వయం ఎప్పటికీ అవసరం ఉంటుందని ఈ ఐదు సంవత్సరాల కాలంలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా విశేష కృషిచేసిన సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై సభ్యులు లేవనెత్తిన అంశాలపై సానుకూలంగా స్పందించి శాఖల వారీగా ప్రణాళికలు తయారు చేసుకుని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రతి శాఖకు లక్ష్యాలను నిర్దేశించి గత సంవత్సరంలో చేసిన అభివృద్ధి ఇక ముందు తీసుకోవాల్సిన చర్యలు ప్రణాళిక బద్ధంగా ముందుకు పోతున్నామన్నారు. ప్రతి శాఖల వారీగా సమావేశాలు నిర్వహించుకుంటున్నట్లు వివరించారు. పాలనయంత్రాంగం తరపున జిల్లా పరిషత్ సమావేశంలోసభ్యులు అడిగిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జిల్లా పరిషత్ చైర్మన్ హేమలత శేఖర్ గౌడ్ 5 సంవత్సరాల పదవి కాలంలో ఇటు అధికారులను అటు ప్రతిపక్షాన్ని సభ్యులను సమన్వయం చేసుకుంటూ మచ్చలేని నాయకురాలుగా ప్రజల మన్ననలను చూరగొన్నారని కొనియాడారు. ఈ ఐదు సంవత్సరాల కాలంలో విజయవంతంగా ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఒక వేదికగా వాడుకుని గౌరవ సభ్యులు విజయవంతంగా పూర్తి చేయడం అభినందనీయమని చెప్పారు. నిత్యం ప్రజల మధ్యలో ఉండి ప్రజల సమస్యలు తో మా ట్లాడి ప్రజా సంక్షేమ ధ్యేయంగా పనిచేశారన్నారు. శాసనమండలి సభ్యులుసుభాష్ రెడ్డి మాట్లాడుతూ పదవీ విరమణ అనేది పదవికి విరమణ గాని సేవలకువిరమణ ఉండదని ప్రజల మధ్య పని చేస్తూ ఉంటేఎప్పుడో ఒకప్పుడు ప్రజలు మనకు అవకాశం కల్పిస్తారని నిరుత్సాహ పడద్దని భరోసా కల్పించారు. సభ్యులు ఈ 5 సంవత్సరాల కాలంలో చిత్తశుద్ధితో ప్రజలకు సేవలందించారని ఫోటో కాల్ లేకపోయినా కూడా ప్రజల సమస్యలనుపరిష్కరించడంలో అధికారులు సహాయ సహకారాలు కావాలని వివరించారు. భవిష్యత్తులో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ పార్టీలు ఏదైనా ప్రభుత్వాలు మారిన పదవిలోకి వచ్చిన తర్వాత రాజకీయాలకు అతీతంగా పనిచేయాలని ప్రభుత్వాలు మారుతూ ఉంటాయి

ప్రభుత్వ పాలసీలు కూడా మారుతూ ఉంటాయి. నేను కూడా మీకు లాగే జడ్పిటిసి ఎంపీపీ పదవులు చేపట్టి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ఉంటే ప్రజలు శాసనసభ్యులుగా ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. మా టర్మ్ అయిపోయిందని చింతనతో ఉండకుండా కొత్త బాడీ వచ్చేవరకు ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా చూడాలన్నారు. శాసనమండలి సభ్యులు యాదవ రెడ్డి మాట్లాడుతూ ప్రజా జీవితంలోప్రజలలో మంచి గుర్తింపు తెచ్చుకుని ఈ ఐదు సంవత్సరాల కాలంలోగౌరవ సభ్యులుమచ్చలేని నాయకులుగా సేవ చేయడం అభినందించదగ్గ విషయమని చెప్పారు. అంతకుముందు వైద్య, ఆరోగ్య, వ్యవసాయం, విద్యా విభాగం,పశుసంవర్ధక, విద్యుత్ తమ శాఖ ప్రగతి నివేదికను చదివి వినిపించారు. పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. అనంతరం పదవీ విరమణ పొందిన సభ్యులకు జిల్లా పరిషత్



తరపున సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి సభ్యులను గౌరవప్రదంగా పూల,బోకేలు, శాలువాలతోపూల బోకేలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు, జెడ్పి సీఈఓఎల్లయ్య,జడ్పిటిసిలు,ఎంపీపీలు ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు బంధు పథకం పై సంఘ సభ్యుల మరియు రైతుల నుండి అభిప్రాయాల సేకరణ





తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధింజులై02): ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లీ., హస్నాబాద్ హెచ్. క్యూ.కొడంగల్ సంఘ ఆవరణయందు సంఘ అధ్యక్షులు శ్రీ కట్కం శివకుమార్ గుప్తా అధ్యక్షతన రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా సహకార శాఖ అధికారి ఈశ్వరయ్య ఆదేశానుసారం రైతు బంధు పథకం పై సంఘ సభ్యుల మరియు రైతుల నుండి అభిప్రాయాల సేకరణ కోసం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు ప్రత్యేక మహాజన సభ నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఎం.పి.పి. ముద్దప్ప దేశ్ముఖ్ , ఎ.డి.ఎ శంకర్ రాథోడ్ , ఎం.ఆర్.ఓ. విజయ్ కుమార్ , ఎ.ఓ. లావణ్య , ఎ.ఇ.ఓ లు సుమ,రాజు గారు సంఘ కార్యవర్గ సభ్యులు , సభ్యులు , రైతులు పాల్గొని వారి వారి అభిప్రాయాలు తెలిపి కార్యక్రమాని విజయవంతం చేయడం జరిగింది.

# విద్య, వైద్య రంగానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుంది.





తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి ,(జూలై 2): విద్యా, వైద్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్య పరుస్తుందని, విద్యార్థులకు మంచి జ్ఞానంతో కూడిన విద్యను అందించాలని, రాష్ట్ర గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. అమ్రాబాద్ మండలం తెలుగు పల్లి గ్రామంలో రూ. 3.50 కోట్ల వ్యయంతో నిర్మించిన కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయ నూతన భవనాన్ని రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ... కస్తూరిబా పేరిట అందమైన అత్యధునాతన విద్యాలయంగా నల్లమల్ల ప్రాంతంలోని తెలుగుపల్లి కేజీబీవీ నిలిచిందని ఆమె అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ఉన్నారని అనడానికి ఈ దేశాన్ని ఏలింది ఇందిరమ్మ ఈ దేశంలో మొదటి రాష్ట్రపతిగా కూడా మహిళ ఇప్పుడు కూడా ఒక ఆదివాసి మహిళ దేశానికి రాష్ట్రపతిగా ఉన్నారు. మరి విమానాలను గాని మిలిటరీలో గాని విద్యాలయాల్లో గాని ఎక్కడైనా కూడా ప్రతి చోట మహిళలు ముందంజలోకి వస్తున్నారు. దీనికి కారణం ఒకప్పుటీ మధ్యనాటి యుగంలో మన సంస్కృతి ఆడవాళ్లకు స్కూలు వద్దు ఆడవాళ్ళు బయటికి రావద్దు అని దురాచారాల మీద పోరాటం చేసినటువంటి మహానీయుడి భార్యగా మహానీయుడు జ్యోతిరావు పూలే మనమందరికి తెలుసు జ్యోతిరావు పూలే వారి సతీమణి సావిత్రిబాయి పూలే ఆమె మనకు ఎడ్యుకేషన్ ఇవ్వడం కోసం ప్రారంభించిన స్కూల్ లో విద్యా బోధిస్తే ఆడవాళ్ళకి ఎందుకు విద్యా చెప్పిన ఆడవాళ్లకు ఎందుకు స్కూల్లు పెట్టిన, ఆ రోజు ప్రయత్నం చేయకుండా ఉంటే ఈరోజు ఇక్కడ ఆడవాళ్ళం కూర్చునే వాళ్ళం కాదన్నారు. నల్లమల్ల బిడ్డ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, ఈ ప్రాంత అభివృద్ధికి ముఖ్యమంత్రి ఎంతో కృషి చేస్తున్నారని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ తోడ్పాటుతో విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదివి ఉన్నతంగా ఎదగాలి అని, కేజీబీవీ నిర్మాణానికి కృషిచేసిన ఇంజనీరింగ్, విద్యాశాఖ అధికారులు, కాంట్రాక్టర్ కు అభినందనలు తెలిపారు. పాఠశాల ఆవరణను అందంగా తీర్చిదిద్దేందుకు అధికారులకు ఆదేశాలు జారీచేశారని, పాఠశాలను విద్యార్థులు, ఉపాధ్యాయులు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు సంస్కారంతో కూడిన విద్యను అందించాలని సూచించారు. చదువుకుంటేనే సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని, ఇప్పుడు సమాజంలో ప్రైవేటు ప్రభుత్వ రంగ ఉద్యోగాల్లో అధిక కాంపిటేషన్ ఉందని అందుకు జ్ఞానవంతమైన విద్యను అవలంబించాలని కోరారు. అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ అప్పటి ప్రధాన మన్మోహన్ సింగ్ హయాంలో మహిళలు విద్యను పెంపొందించేందుకు దేశవ్యాప్తంగా కేజీబీవీలను ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. అచ్చంపేట నియోజకవర్గం పరిధిలో 8 కేజీబీవీలలో అన్నింటికీ సొంత భవనాలు ఉన్నాయి అని చెప్పారు. పాఠశాలను విద్యార్థులు, ఉపాధ్యాయులు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని, 5 కేజీబీవీలలో ఐదింటిలో ఇంటర్మీడియట్ విద్య కొనసాగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కేజీబీవీలో చదివే అమ్మాయి ఇంజనీర్లు, డాక్టర్లు కావాలని ఆయన ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గమని సొంత నియోజకవర్గమని, ముఖ్యమంత్రి ప్రభుత్వంలో విద్యా వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, ఈ నియోజకవర్గం విద్య మరియు టూరిజం హబ్బుగా మారనున్నట్లు ఆయన వెల్లడించారు. కేజీబీవీ ప్రత్యేక అధికారి శారద మాట్లాడుతూ. 2017 సంవత్సరం నుండి ఇప్పటివరకు ప్రతి సంవత్సరం 10వ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు మంచి భోజనం అందించడం జరుగుతుందని తెలిపారు. కేజీబీవీకి మిషన్ భగీర నీటి సరఫరాను కల్పించారని, భవనం చుట్టూ కాంపౌండ్ వాల్, సిసి రోడ్డు నిర్మాణం, గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. అందుకు ఎమ్మెల్యే, మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించి అన్ని వసతులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థులకు ఏకరు దుస్తులు, పాఠ్యపుస్తకాలను అందజేశారు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాప్ చైర్మన్ శివసేనారెడ్డి, జడ్పిటిసి డాక్టర్ అనురాధ, డిఇఓ గోవిందరాజులు ఇతర ఉపాధ్యాయులు అధికారులు విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మాకు న్యాయం చేయండి

**- మీసేవ నిర్వాహకుల వేడుకోలు.**
**- సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతిపత్రం అందజేత**





తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గ క్రైమ్ ప్రతినిధి (జులై02): గత కొన్ని సంవత్సరాల నుండి ప్రజలకు ఎన్నో సేవలను అందిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య ఉంటూ అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో నాటినుండి నేటి వరకు సేవ చేస్తున్న మీసేవ నిర్వాహకులకు న్యాయం చేయాలని మంగళవారం నారాయణపేట జిల్లా మీసేవ జేఏసీ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందని జిల్లా అధ్యక్షులు మహిమూద్ అన్సారి, ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, యం శంకర్, లీగల్ అడ్వైసర్ భీమ్ రాజు,ట్రెజరర్ కమ్రొుద్దీన్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఏర్పాటు చేసుకున్న సమావేశంలో మాట్లాడుతూ పల్లె సమగ్ర సేవా కేంద్రాలు (వన్ స్టాప్ షాప్స్) పథకం కింద స్వయం సహాయక సంఘాల మహిళలకు మీసేవ మరియు మీసేవా లావాదేవీలు,కమీషన్ నివేదికల నుండి 80% మంది మీసేవా ఫ్రాంచైజీలు నెలకు రూ 6 వేల కంటే తక్కువ కమీషన్ లను పొందుతున్నారు. అటువంటి వారిని గురించి కూడా గుర్తించి వాటిని కూడా అధికారుల దృష్టికి సంపాదిస్తున్నారని చాలా వంటి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ప్రతి లావాదేవీ కమీషన్ తక్కువ,జనాభా ప్రమాణాల ఆధారంగా ఇప్పటికే ఉన్న కేంద్రాల దగ్గర కొత్త మీసేవా కేంద్రాల కేటాయింపు,ప్రస్తుత మరియు కొత్త కేంద్రాల సాధ్యతను పరిగణనలోకి తీసుకోకుండా,మీసేవా సిటిజన్ లాగిన్,టి యాప్ ఫోలియో వంటి వివిధ ఆన్‌లైన్ లేదా మొబైల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా మీసేవా సేవల లభ్యత,అనేక అధిక తొలగింపులు ఓటర్ ఐడి కార్డు ప్రింట్ సర్వీస్,ఓల్డ్ పహాని కాపీలు,ఆర్ ఓ ఆర్ సేవలు మొదలైన వాటిని మీసేవా నుండి తొలగించడం తో అనేక మంది మీ సేవ నిర్వాహకులు లావాదేవీలు జరుగక రోడ్డున పడ్డారు రాష్ట్రవ్యాప్తంగా గ్రామానికి ఒక మీసేవ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వము తీసుకున్న నిర్ణయం ప్రకారం ఇంతవరకు మీసేవ కేంద్రాలను నిర్వహిస్తున్న దగ్గర కాకుండా ఇతర ప్రదేశాన్ని గుర్తించి అక్కడ మీసేవ కేంద్రాలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు,డిఆర్డిఏ అధికారులకు సంఘం తరఫున వినతి పత్రాన్ని దందజేయడం జరిగిందన్నారు. వినతి పత్రం అందించిన వారి లో ఆయా మండలాల మీ సేవ నివాహకులు వెంకట్ రాం రెడ్డి,నాయుడు, ప్రకాశ్,శేఖర్, శ్రీనివాసులు, రాయుడు,మురళి,తదితరులు పాల్గొన్నారు.

## ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల మరియు కళాశాల ఏర్పాటు కోసం మంత్రికి వినతి.




తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 2): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూలు మరియు కళాశాల ఏర్పాటు కోసం మంగళవారం నల్లమల ప్రాంతానికి పర్యటనకు వచ్చిన మంత్రి వర్యులు శ్రీమతి సీతక్క కి గిరిజన సేవా సంఘం తరఫున వినతిపత్రం సమర్పించారు అచ్చంపేట పర్యటనలో భాగంగా పంచాయతీ రాజ్ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి వర్యులు సీతక్కను కలిసి అచ్చంపేట నియోజకవర్గంలో ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ మరియు కాలేజ్ మంజూరు చేయాలని మంత్రి సీతక్కను వినతి పత్రంలో కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజక వర్గం పూర్తిగా వెనుకబడిన ప్రాంతం ఇక్కడ గిరిజన తండాలు, పల్లెలు ఎక్కువ ఉన్నాయి ఇక్కడ పూర్తిగా నిరుపేదలు నివసిస్తున్నారని, కావున నిరుపేద విద్యార్థులకు వసతులు లేక చదువును మధ్యలో మానివేసి ఇతర వ్యాపారాలు చేసుకుంటూ విద్యకు దూరం అవుతున్నారని, కాబట్టి మా ప్రాంతం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సేవా సంఘం యూత్ అధ్యక్షులు నరసింహ నాయక్, గిరిజన సేవా సంఘం యూత్ ప్రధాన కార్యదర్శి వినోద్ నాయక్, వర్కింగ్ అధ్యక్షులు జాను నాయక్, కార్యదర్శి మత్రు నాయక్, రమేష్ నాయక్, రాజేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ భూమిని పరిశీలించిన జిల్లా కలెక్టర్



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,02 : కోరుట్ల నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి కోరుట్ల నియోజకవర్గ పరిధిలో గుర్తించిన 20 ఎకరాల ప్రభుత్వ భూమిని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ మంగళవారం ఆర్డీఓ ఆనంద్ కుమార్ తొ కలిసి పరిశీలించారు. గుర్తించిన భూమికి సర్వే చేసి హద్దులను నిర్ణయించాలని ఆర్డీవో ను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ ఆనంద్ కుమార్, ఎమ్మార్వో, తదితరులు పాల్గొన్నారు.

## బిక్షం అడుక్కుంటున్న సఫాయి కార్మికులు



తెలంగాణ కెరటం జగదేవపూర్ ప్రతినిధి జూలై 02: సిద్దిపేట జిల్లా జగదేవ పూర్ మండలం పలుగుగడ్డ గ్రామంలో ఏడు నెలల నుంచి వేతనాలు లేక పూట గడపడానికి కూడా డబ్బులు లేక ఇంట్లో ఇబ్బంది తట్టుకోలేక,కష్టమవుతుందని గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు తెలిపారు. మంగళవారం జగదేవపూర్ మండల పరిధిలోని పలుగు గడ్డ గ్రామంలో ఇంటింటా తిరుగుతూ సఫాయి కార్మికులు భిక్షాటన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడు నెలల నుంచి వేతనాలు లేక ఇంట్లో పుట గడిచే పరిస్థితి దారణంగా ఉందని,వేతనాలు రాక చాలా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంట్లో పూట గడిచే పరిస్థితి లేదని,పిల్లల చదువులు కుటుంబ పోషణకు అప్పులు చేయవలసిన అవసరం వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి బకాయి వేతనాలు విడుదల చేయాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## ప్రోటోకాల్ నిబంధన పాటించలేదని ఆరోపించిన నర్సాపూర్ జెడ్పీటీసీ బాబ్యా నాయక్



తెలంగాణ కెరాటం నర్సాపూర్ ఇంచార్జ్ జూలై 2: మెదక్ జిల్లా నర్సాపూర్ మండల ప్రజా పరిషత్ (8,00000ఎనిమిది లక్షల రూపాయల )నిధులతో నిర్మించ తలపెట్టిన శంకుస్థాపన కార్యక్రమానికి మమ్మల్ని పిలువలేదని జెడ్పీటీసీ బాబ్యా నాయక్ మండల ఉపాధ్యక్షులు నర్సింగ్ రావు, నత్నాయి పల్లి ఎంపీటీసీ గాయత్రి,ఆవంచ ఎంపీటీసీ శోభ ఆరోపించారు ప్రోటోకాల్ పాటించని అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గారికి విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో బల్దియా ఉపాధ్యక్షులు నయీం ఉద్దీన్, సత్యం గౌడ్,సూరారం నర్సింలు,షేక్ హుస్సేన్,జితేందర్ రెడ్డి,రింగుల ప్రసాద్,బిక్కు నాయక్, మొహిస్,సద్దాం తదితరులు పాల్గొన్నారు.

## “బదిలీ పొందిన టీచర్లను రిలీవ్ చేయాలి.

**- పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ ప్రధాన కార్యదర్శి ఎస్.సాయి రెడ్డి.**



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 2): ఇటీవల నిర్వహించిన ఉపాధ్యాయుల బదిలీల్లో బదిలీలు పొందిన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులను రిలీవ్ చేసి కొత్త స్థానాల్లో చేరేలా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని పి ఆర్ టి యు తెలంగాణ జిల్లా అధ్యక్షులు జి. లక్ష్మి నారాయణ ప్రధాన కార్యదర్శుల ఎస్. సాయిరెడ్డి డిమాండ్ చేశారు. పదేళ్లుగా పదోన్నతులు లేక, బదిలీలు చేపట్టక పోవడంతో ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. కోర్టు కేసులు తదితర అవాంతరాలను అధిగమించి పదోన్నతుల ప్రక్రియ పూర్తయింది. ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్ల కొరత తీరింది. అయితే జిల్లాలో 561 మంది ఎస్జీటీ లు బదిలీలు పొందగా విద్యాశాఖ అధికారులు అకస్మాత్తుగా 2021లో తీసుకువచ్చిన రేషనలైజేషన్ నిబంధనలను అమలు చేస్తుండటంతో బదిలీ పొందిన ఎస్జీటీలలు రిలీవ్ కాలేకపోయారని వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పది పన్నెండేళ్లుగా సరైన రవాణా సౌకర్యం లేని మారుమూల పాఠశాలల్లో పని చేసిన టీచర్లు కొంత రవాణా సౌకర్యం ఉన్న మంచి పాఠశాలలకు బదిలీ అయినా రేషనలైజేషన్ నిబంధనతో రిలీవర్ రాకపోవడం వలన వారు కొత్త స్థానాల్లో చేరకలేక పోయారు. ముఖ్యంగా సీనియర్ మరియు మహిళా ఉపాధ్యాయులు ఇట్టి చర్యలతో తీవ్ర అసంతృప్తికి లోనవుతున్నారని, కనుక ప్రాథమిక పాఠశాలలు బలోపేతం కావాలంటే నిబందనల మేరకు బదిలీ పొందిన ఉపాధ్యాయులను రిలీవ్ చేసి ఎక్కడైనా ఖాళీలు మిగిలిపోతే కొత్త ఉపాధ్యాయుల నియామకం అయ్యే వరకు తాత్కాలికంగా విద్యావాలంటీర్లను నియమించాలని డిమాండ్ చేశారు. అదే విదంగా ఈ బదిలీలలో చాలా మంది ఉపాధ్యాయులు స్పాన్ తప్పడు సమాచారం ఇచ్చి ఉపాధ్యాయులకు నష్టం చేసిన వారి పైన శాఖ పరమైన చర్యలు తీసుకోవాలన్నరు. ప్రతి పాఠశాల లో స్కవెంజర్ లను నియమించాలన్నారు.

# మెదక్ జెడ్పి చైర్పర్సన్ హేమలత గౌడు కు ఆత్మీయ వేడుకలు.





తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జులై 2: భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కార్యాలయం మెదక్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ హేమలత శేఖర్ గౌడ్ ల పదవీ విరమణ సందర్భంగా జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిజాంపేట జెడ్పిటిసి సభ్యుడు పంజా విజయ్ కుమార్ హేమలత శేఖర్ గౌడ్ లను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పంజా విజయ్ కుమార్ మాట్లాడుతూ హేమలత గౌడ్ జిల్లా జడ్పీ చైర్మన్ చేసిన సేవలు మరువలేనివని ఆయన పేర్కొన్నారు. అనంతరం పంజా విజయ్ కుమార్ ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. పంజా విజయ్ కుమార్ వెంట బిజెపి సీనియర్ నాయకుడు సిద్ధరాంరెడ్డి, నిజాంపేట ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పంజా బాబు, నాయకులు జిపి స్వామి, భరత్ కుమార్, శంకర్ గౌడ్, ప్రసాద్, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో కలెక్టర్ ఆకస్మిక సందర్శన



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,02 : జగిత్యాల జిల్లా మెట్పల్లి పట్టణంలోని అంగన్ వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. అంగన్ వాడి కేంద్రంలోని భోజన నమోదులు, టైం టేబుల్, భోజన మెనూ, ఫుడ్, స్టాక్ రికార్డులు పరిశీలించారు. అంగన్ వాడిలో ఇచ్చే గుడ్డు నాణ్యత ను స్వయంగా పరిశీలించారు. ప్రి స్కూల్ పిల్లల హాజరు, గర్భిణిలు, బాలింతల హాజరు నమోదులు, లోప పోషణ ఉన్న పిల్లలు ఎవరు ఉన్నారో ఎన్ హెచ్ టీఎస్ మొబైల్ యాప్ లో చెక్ చేశారు. అంతే కాకుండా అంగన్ వాడి కేంద్రములో ఉన్న పిల్లల ఎత్తు, బరువును స్వయంగా పరిశీలించారు. అంగన్ వాడి కేంద్రాల్లో పిల్లల పెరుగుదల, పర్యవేక్షణ నివేదికల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పిల్లల పెరుగుదల పర్యవేక్షణను క్రమంగా చేపట్టి ఖచ్చితమైన పిల్లల ఎత్తులు, బరువులు నమోదు చేయాలని సర్వేలో తేడాలు ఉండరాదని అంగన్ వాడి టీచర్లను ఆదేశించారు. గ్రామాలలో, గ్రామ పంచాయితి సిబ్బంది అంగన్ వాడి కేంద్రాలను పర్యవేక్షణా చేపట్టి ప్రి స్కూల్ పిల్లల విద్య, పెరుగుదల పర్యవేక్షణ చేపట్టి, ఖచ్చితమైన నివేదికలు సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వాణి శ్రీ, ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్, ఎమ్మార్వో, పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ మధు కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థులకు నోటు పుస్తకాలు వాటి పుస్తకాలు వెంటనే పంపిణీ చేయాలి

**- పెరిగిన ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్ మిస్ చార్జీలు పెంచాలి.**
**- దరఖాస్తు పెట్టుకున్న ప్రతి గిరిజన విద్యార్థికి హాస్టల్ సీటు సౌకర్యం కల్పించాలి.**
**- సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం శంకర్ నాయక్ .**



తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జులై 2): పాఠశాలలు తెరిచి తెరిచి నెలరోజులవుతున్న పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు అందని పరిస్థితి జిల్లాల్లో ఉందని వెంటనే గిరిజన విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు పంపిణీ చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శంకర్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో తెలంగాణ గిరిజన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శంకర్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ఆశ్రమ పాఠశాలలో గిరిజన హాస్టల్స్ స్కూల్లలో స్కూలు తెరిచి నెల రోజులు కావస్తున్న ఇప్పటికీ పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు పంపిణీ చేయని పరిస్థితి ఉందని వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకొని ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ అన్ని స్కూళ్లలో హాస్టల్స్ లలో ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. గిరిజన విద్యార్థులు చదువుకోవాలని గిరిజన గురుకులాల్లో గిరిజన హాస్టల్ లో సీటు కోసం అప్లై చేసుకుంటుంటే సీటు ఇచ్చే పరిస్థితి లేదని గురుకుల పరీక్ష రాసిన ప్రతి గిరిజన విద్యార్థికి గిరిజన గురుకులాల్లో సీటు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని వారు కోరారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా గిరిజన హాస్టల్స్ గిరిజన గురుకులాల్లో గిరిజన ఆశ్రమ పాఠశాలలో కాస్మోటిక్ మెస్ ఛార్జీలు పెంచాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. లేనియెడల రాబోయే కాలంలో తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో సర్వేలు నిర్వహించి విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున పోరాట కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం గౌరవ అధ్యక్షులు యల్. దేశ్యా నాయక్, గిరిజన జిల్లా ఉపాధ్యక్షులు లక్ పతి, గిరిజన నాయకులు దశరథం రాజు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## చేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్ కు ఘనంగా సన్మానం

**- జిల్లా పరిషత్ కార్యాలయంలో ఘన సన్మానం.**



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జులై 2: మెదక్ జిల్లా చేగుంట మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు మాసుల శ్రీనివాస్ కు జిల్లా పరిషత్ చైర్పర్సన్ హేమలత గౌడ్, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డిలతోపాటు అధికారులు ఆయనకు శాలువాలు కప్పి,మెమొంటో అందజేశారు.

చేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్ చేగుంట మండలాన్ని ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందని జిల్లా పరిషత్ చైర్మన్ హేమలత గౌడ్,నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డిలు చేగుంట ఎంపిపి మాసుల శ్రీనివాస్ ను అభినందించారు.

# నమ్మించి మోసం చేసిన కేసులో నిందితుడి అరెస్టు

- తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి
- ఉద్యోగాలు ఇప్పిస్తానని డబ్బులు తీసుకుని మోసం
- అరెస్టు చేసిన సిద్దిపేట వన్ టౌన్ పోలీసులు
- అడిషనల్ డీసీపీ ఎస్ మల్లారెడ్డి కేసు వివరాలు తెలియపరుస్తూ

జోర బొంతల సత్యనారాయణ తండ్రి అంజయ్య, వయస్సు 50 సంవత్సరాలు, నివాసం తిమ్మాపూర్,మండలం దుబ్బాక, ప్రస్తుత నివాసం పాత అల్వాల్ హైదరాబాద్ ఫిర్యాది దారుడు అయిత వరప్రసాద్ తండ్రి భూమలింగం, వయస్సు 40 సంవత్సరములు, శంకర్ నగర్ సిద్దిపేట పట్టణం. తన స్నేహితుడు బక్కోళ్ల అశోక్ తండ్రి మల్లయ్య, వయసు 42 సంవత్సరములు, గాంధీనగర్ సిద్దిపేట పట్టణం. పై నిందితుడు అశోకు వరుసకు బావ అయినందున నమ్మి పై నిందితుడు 1) యాంటీ కరప్షన్ ఇంటలిజెన్స్ కమిటీ జనరల్ సెక్రటరీ తెలంగాణ రాష్ట్రం, 2) సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, 3) తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీగా పనిచేసిననని తెలిపినాడు. ప్రభుత్వ, ప్రవేట్ ఉద్యోగాలు కావాలంటే ఇప్పిస్తానని సిద్దిపేట పట్టణం సీతారాం నగర్ లక్ష్మణ్ టీచర్ ఇంట్లో ఆఫీస్ ఓపెన్ చేసినాడు. ఫిర్యాది తన స్నేహితుడు బక్కోళ్ల అశోక్ పై నిందితుని ఆఫీసుకు వెళ్లి కలవగా నిందితుడు సెంట్రల్ గవర్నమెంట్ మరియు స్టేట్ గవర్నమెంట్ లో పరపతి కలదని నమ్మించి ఐడెంటిల్ కార్డ్స్ చూపించి తెలంగాణ రాష్ట్రం ఆఫీసులో సబ్ ఆర్డినేటర్ ఉద్యోగం రెండు నెలల వ్యవధిలో ఇప్పిస్తానని చెప్పి మొత్తం ఖర్చు 6 లక్షల అవుతుందని తెలిపినాడు. నిందితుని మాయ మాటలు నమ్మి మూడు విడతలుగా ఫిర్యాది అయిత వరప్రసాద్ 4,15,000/- లక్షల రూపాయలు ఇచ్చినాడు. బక్కోళ్ల అశోక్ 1,50,000/- ఇచ్చినాడు. పై నిందితుడు ఆఫీసును ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఎదురుగా దరిపల్లి చంద్రం ఇంట్లోకి మార్చుకున్నాడు ఆఫీస్ ఖర్చులకు డబ్బులు కావాలని రెంట్ అడ్వాన్స్ ఇవ్వాలని చెప్పి మరో 15 వేల రూపాయలు తీసుకున్నాడు. రెండు నెలల తర్వాత వెళ్లి అడగగా గవర్నమెంట్ మారింది ఎలక్షన్లు జరుగుతున్నాయి తర్వాత జాబు ఇప్పిస్తానని మాయ మాటలు చెబుతూ కాలయాపన చేసినాడు. ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు తీసుకొని డబ్బులు అడిగితే చంపేస్తానని బెదిరించినాడని ఫిర్యాది పోలీస్ స్టేషన్కు వచ్చి దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించడం జరిగింది. బక్కోళ్ల అశోక్ ఇచ్చిన దరఖాస్తు పై కూడా కేసు నమోదు చేయడం జరిగిందని. వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ బాబు, ఎస్ఐ నర్సింహారావు సిబ్బందితో కలిసి కేసు పరిశోధనలో భాగంగా పై నిందితున్ని చాకచక్యంగా పట్టుకొని విచారించగా గతంలో టీవీ5 రిపోర్టర్ గా పని చేసినాను, తదుపరి అందులో నుండి బయటకు వచ్చి ఆన్లైన్లో యాంటీ కరప్షన్ ఇంటెలిజెన్స్ కమిటీ మెంబర్ గా పని చేసినాడు, సెంట్రల్ విజిలెన్స్ కమిటీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఐడి నెంబర్ 4718 తెలంగాణ రాష్ట్రం పేరుపైన ఐడి కార్డు తీసుకుని, ఎక్స్పైర్ అయిన ఐడి కార్డ్ చూపిస్తూ ఉద్యోగాల పేరుతో నమ్మించి మోసం చేయాలని ఉద్దేశంతో సిద్దిపేటలో ఒక ఆఫీస్ ఓపెన్ చేసుకొని గతంలో పరిచయం ఉన్న వ్యక్తులతో కలసి ఫిర్యాది అతని స్నేహితుని నమ్మించి ఉద్యోగాలు ఇప్పిస్తానని 4,15 000/- లక్షల రూపాయలు, బక్కోళ్ల అశోక్ 1,50,000/- వద్ద నుండి డబ్బులు తీసుకుని మోసం చేసినాడు. మోసం గుర్తించిన ఫిర్యాది డబ్బులు కచ్చితంగా ఇవ్వాలని అడగగా సౌత్ ఇండియన్ బ్యాంక్ చెక్కు ఒకటి బక్కోళ్ల అశోక్ కి ఇచ్చినాడు. ఆ చెక్కును తీసుకొని వెళ్లి బ్యాంకులో వేయగా ఇందులో బ్యాలెన్స్ లేవని బ్యాంకు వారు చెప్పినారు. డబ్బులు కచ్చితంగా ఇవ్వాలని అడగగా చంపుతానని బెదిరింపులకు గురి చేసినాడని. పై నిందితుని వద్ద ఉన్న యాంటీ కరప్షన్ ఇంటిలిజెన్స్ కమిటీ ఐడి నెంబర్ 4718,





గడువు ముగిసిన కార్డును, మరియు ప్రెస్ టీవీ5 ఐడి కార్డ్ స్వాధీనం చేసుకుని వన్ టౌన్ ఎస్ఐ నరసింహారావు పై నిందితున్ని అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్కు పంపించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ ఎస్ మల్లారెడ్డి మాట్లాడుతూ పై నిందితునికి ఎవరైనా డబ్బులు ఇచ్చి మోసపోయిన వారు ఉంటే సిద్దిపేట వన్ టౌన్ పోలీసులను సంప్రదించగలరని పూర్తిస్థాయిలో విచారణ జరిపి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని. ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పే వ్యక్తుల మాటలు నమ్మి డబ్బులు ఇచ్చి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏసీపీ మధు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ బాబు, ఎస్సై నర్సింహారావు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రోటోకాల్ నిబంధన పాటించలేదని ఆరోపించిన నర్సాపూర్ జెడ్పీటీసీ బాబ్యా నాయక్



తెలంగాణ కెరాటం నర్సాపూర్ ఇంచార్జ్ జూలై 2: మెదక్ జిల్లా నర్సాపూర్ మండల ప్రజా పరిషత్ (8,00000ఎనిమిది లక్షల రూపాయల )నిధులతో నిర్మించ తలపెట్టిన శంకుస్థాపన కార్యక్రమానికి మమ్మల్ని పిలువలేదని జెడ్పీటీసీ బాబ్యా నాయక్ మండల ఉపాధ్యక్షులు నర్సింగ్ రావు, నత్నాయి పల్లి ఎంపీటీసీ గాయత్రి,ఆవంచ ఎంపీటీసీ శోభ ఆరోపించారు ప్రోటోకాల్ పాటించని అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గారికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బల్దియా ఉపాధ్యక్షులు నయీం ఉద్దీన్, సత్యం గౌడ్,సూరారం నర్సింలు,షేక్ హుస్సేన్,జితేందర్ రెడ్డి,రింగుల ప్రసాద్,బిక్కు నాయక్, మొహిస్,సద్దాం తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మహాలక్ష్మిలకు ఫ్రీ బస్సు స్మార్ట్ కార్డులు



తెలంగాణ కెరటం స్టేట్ బ్యూరో జులై 2: ఆధార్ స్థానంలో కొత్త కార్డులు, ప్రతి ఒక్కరూ ఇక ఈ కార్డులు తీసుకోవాల్సిందే. ఆర్టీసీలో ఇక డిజిటల్ పేమెంట్స్ హైదరాబాద్ తెలంగాణలో మహాలక్ష్మి పేరుతో ఉచిత బస్ ప్రయాణం మరింత సౌకర్యవంతంగా సాగేలా సర్కారు ర్యలు తీసుకుం టోంది. రేవంత్ సర్కార్ ఇప్పటికే ఆధార్ కార్డు చూపించి మహిళలు ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు. ందుకే దీన్ని మరింత సులభతరం చేసేందుకు ఆర్టీసీ మరో ఆలోచనకు శ్రీ కారం చుట్టింది.. ఉచిత ప్రయాణం బ్ధిదారు లకు స్మార్ట్ కార్డులు పంపిణీ చేయాలని ఆర్టీసీ నిర్ణయం సుకుంది. త్వరలోనే ఉచిత ప్రయాణ లబ్ధిదారు లకు ఈ స్మార్ట్ కార్డులను అందుబాటులోకి తీసుకు రానుంది. ఇప్పటి వరకు వివిధ వర్గాల కు అందజేస్తున్న బస్ పాస్ మాదిరిగానే ఈ మహాలక్ష్మి పథకంకు సంబంధించిన స్మార్ట్ కార్డులు కూడా జారీ చేస్తారు. వీటిని కూడా మరింత స్మార్ట్గా మార్చేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయి.

## పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు శ్రీమతి అనసూయ సీతక్క ఘనంగా స్వాగతం పలికిన అధికారులు ప్రజా ప్రతినిధులు.





తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 2):అధికారిక హోదాలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి మంత్రి ధనసరి అనసూయ సీతక్క రెండోసారి నల్లమల్ల పర్యటనకు వచ్చిన సందర్భంగా మంగళవారం ఉదయం 11:45 గంటలకు అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలోని అటవీశాఖ వనమలిక వద్ద పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.



అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణతో కలిసి చెంచులతో ప్రత్యేకంగా వనమాలికలు చెట్ల కింద చెంచులతో ముఖాముఖి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆదివాసి చెంచు గిరిజనులు దీర్ఘకాలిక సమస్యలు పోడుభూలకు హక్కు పత్రాలు ఇవ్వకుండా అటవీశాఖ అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని, సాగు చేయకుండా అడ్డుకుంటున్నారని, ప్రధానంగా రాష్ట్ర ఏర్పడి 10 సం. లో గత ప్రభుత్వం మన్ననూర్ ఐటీడీఏ కు రెగ్యులర్ ఐఏఎస్ అధికారినీ పీవో ను నియమించకపోవడం వల్ల చెంచుల అభివృద్ధి పూర్తిగా కుంటు పడిందని తెలిపారు.

### మహిళా సంఘాలకు రూ. 50.10 కోట్ల వడ్డీ లేని రుణాలు.

ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ :- ఈ ప్రభుత్వం అచ్చంపేట నియోజకవర్గం లో ఉన్న మహిళా సంఘాలకురూ. 50.10 కోట్ల వడ్డీ లేని రుణాలు చెక్కును మంత్రి సీతక్క అందజేయనున్నారన్నారు. 2004లో అప్పుడు నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చెంచుల కోసం ప్రత్యేకంగా వైద్య సేవలు అందించేందుకు అచ్చంపేటలో స్పెషల్ సెల్ అంబులెన్స్ కార్పొరేట్ వద్ద వైద్యం రూపాయి ఖర్చు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించామని, గత ప్రభుత్వం వాటిని వదిలేయడంతో ఆదివాసీలో చాలా అవస్థలు పడ్డారని తిరిగి ఈ ప్రభుత్వంలో పునరుద్ధరణ చేయాలని, ఇక్కడ ఉన్న సి ఓ ఈ కాలేజీ ఆఫ్ ఎక్సెన్స్ తిరిగి మన్ననూరుకు వచ్చేలా మంత్రి దృష్టికి తీసుకెళ్ళామని అన్నారు.

# శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయానికి భూమి పూజ





తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి జులై 02: సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం శివార్ వెంకటాపూర్ గ్రామంలో యాదవులు కులదైవంగా భావించే శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ నిర్మాణానికి యాదవుల సంఘం పెద్దలు,గ్రామ పెద్దల మరియు వేద పండితుల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి,శంకుస్థాపన భూమి పూజ చేశారు.అనంతరం యాదవ సంఘం కుల పెద్దలు మాట్లాడుతూ దాదాపు 20 లక్షల రూపాయలతో గుడిని నిర్మించబోతున్నామని తెలిపారు.శ్రీ మల్లికార్జున స్వామి ఆశీస్సులతో గ్రామ ప్రజలు మరియు మండల ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని మల్లన్న స్వామిని కోరుకున్నారు.గ్రామ పెద్దలు మాట్లాడుతూ యాదవుల కుల దైవంగా భావించే మల్లికార్జున స్వామి ఆలయం గ్రామంలో నిర్మించుకోవడం శుభసూచికమని అన్నారు.మల్లికార్జున స్వామి దేవాలయ నిర్మాణం పట్ల గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో శేషయ్య, ఇస్తారి, ముత్యాలు,విట్టల్,ఎంపీటీసీ తుమ్మల లక్ష్మి నర్సమ్మ ,బి ఆర్ ఎస్ పార్టీ సినియర్ నాయకులు తుమ్మల కనకయ్య బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గోగు పెంటయ్య, మల్లేశం, నర్సింలు, మల్లేశం, స్వామి, ఎర్రయ్య, కిషన్,పుట్ట కిష్టయ్య,శేర్ పోచయ్య,ప్రసాద్,దయానంద్,ప్రవీణ్, అశోక్ తదితర గ్రామస్తులు కుల పెద్దలు పాల్గొన్నారు.

## ఐక్యంగా ఉండి అన్యాయాల పై పోరాడుదాం



దుబ్బాక:జూలై02,(తెలంగాణ కెరటం): ఐక్యంగా ఉంటేనే ముదిరాజ్ సమస్యలు పరిష్కారం అవుతాయని ముదిరాజ్ దుబ్బాక నియోజకవర్గం ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు దివిటి సత్తయ్య అన్నారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణంలో అన్ని గ్రామాల అధ్యక్షులతో కలసి నూతన మండల కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముదిరాజ్ కులస్తులను బీసీఏలో కలపాలని డిమాండ్ చేశారు. ముదిరాజుల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వాలు కృషిచేయకపోవడం బాధాకరమన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజులకు రాజకీయంగా ఎదిగేందుకు రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.


## సాధారణ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి




తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జూలై 1: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సాధారణ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి ఆనతరం పదవీకాలం ముగిసిన ఎంపీపీ లకు జడ్పీటీసీ లకు జడ్పీ ఛైర్మన్ గారికి అభినందనలు తెలిపారు .మీరు ఈ 5 ఏళ్ళ ప్రజలకు చేసిన సేవ పదవి ముగియడంతోనే అయిపోయిందని అనుకోవద్దని ,మీరు నిరంతరం ప్రజల సేవలో ఉండాలని కోరుతున్నట్లు తెలిపారు . నంతరం ఎంపీపీ లకు , జడ్పీటీసీ లకు సన్మానించారు ... కార్యక్రమంలో జిల్లా మండల స్థాయి అధికారులు , ఎంపిలు జడ్పీటీసీ లు తదితరులు పాల్గొన్నారు

# భరోసా సెంటర్ ను సందర్శించిన అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి





తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి: మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరుగుతుంది తెలిపారు ఈ సందర్భంగా ఎలాంటి దరఖాస్తులు వస్తున్నాయి రోజుకి ఎన్ని దరఖాస్తులు వస్తున్నాయి తదితర అంశాల గురించి ఇన్స్పెక్టర్ దుర్గ ను అడిగి తెలుసుకున్నారు. అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ మహిళల దరఖాస్తు పై వెంటనే స్పందించాలని ఎలాంటి అలసత్వం ప్రదర్శించవద్దని సూచించారు మహిళల రక్షణకు పెద్దపీట వేయాలని తెలిపారు. దరఖాస్తు రాగానే ఇరు వర్గాలను పిలిపించి మూడుసార్లు కౌన్సిలింగ్ ఇప్పించాలని తెలిపారు. కౌన్సెలింగ్ ద్వారా ఎన్నో కుటుంబాలు బాగుపడ్డాయని పేర్కొన్నారు. ప్రతి దరఖాస్తుకు రసీదు ఇవ్వాలని సూచించారు. ప్రతి దరఖాస్తు పై అన్ని కోణాలలో పరిశీలించి కాపురాలు నిలబెట్టే విధంగా కౌన్సిలింగ్ ఉండాలని సూచించారు. మహిళా పోలీస్ స్టేషన్ స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ ద్వారా మరియు సిటీమ్ ద్వారా బాలికలకు మహిళలకు రక్షణ కల్పించడం జరుగుతుందన్నారు. వచ్చిన దరఖాస్తులు పెండింగ్ లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. మహిళా బాధితులకు సత్వర సేవలు అందించాలని భరోసా సెంటర్ సిబ్బందికి సూచించారు. అన్ని విధాలుగా మెడికల్ మరియు లీగల్ సపోర్ట్ ఇవ్వాలని సూచించారు. భరోసా సెంటర్ సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండి పిల్లలకు మహిళలకు సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏసీపీ మధు, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ, మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమాజసేవకు విరమణ లేదు.

- ఘనంగా అరుణ టీచర్ పదవీ విరమణ మహోత్సవం...



తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి: ఈనెల పదవి విరమణ పొందుతున్న అరుణ టీచర్ కు మక్తల్ కాంప్లెక్స్ పక్షాన కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు "అనిల్ గౌడ్" ఆధ్వర్యంలో స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో "ఉద్యోగ విరమణ సన్మాన సభ" ఘనంగా నిర్వహించారు. తొలుత పూజా కార్యక్రమాలు నిర్వహించిన తర్వాత చిన్నారులచే నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఆ తర్వాత కాంప్లెక్స్ హెచ్ ఎం అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రధాన వక్తలు ప్రసంగించారు. ఈ సందర్భంగా అరుణ టీచర్ సేవలను కొనియాడారు. సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యున్నతమైనదని అన్నారు. అన్ని రంగాల్లో నిష్ణాతులైన వారిని తీర్చిదిద్దగల సమర్థత కేవలం ఉపాధ్యాయులకు మాత్రమే ఉంటుందని తెలిపారు. మఖ్తల్ పట్టణంలో అనేక సంవత్సరాలుగా ఉపాధ్యాయురాలి పాత్ర పోషిస్తున్న అరుణ టీచర్... ఎంతో మంది విద్యార్థులను శిష్యులుగా మలిచి వారిని సమాజంలో ఉన్నత స్థాయికి చేరేలా తన వంతు సహకారం అందించారని తెలిపారు. పదవీ విరమణ అనేది కేవలం ఉద్యోగానికి మాత్రమేనని, సమాజ సేవకు కాదని అన్నారు. అరుణ టీచర్ ఇకమీదట సమాజ శ్రేయస్సు కోసం మరింత కృషి చేయాలని, శేష జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని పలువురు ఆకాంక్షించారు. అనంతరం కాంప్లెక్స్ హెచ్ ఎం అనిల్ గౌడ్ తో పాటు ఉపాధ్యాయ సంఘాల నేతలు, టీచర్లు, పూర్వ విద్యార్థులు, రాజకీయ నాయకులు అరుణ టీచర్ ను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు బంధు పథకంపై అభిప్రాయ సేకరణ



తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి జూలై 2: కామారెడ్డి జిల్లా పిట్లం మండలం రాంపూర్ గ్రామంలోని వ్యవసాయ సహకార సంఘం భవనంలో రైతు బంధు పథకం పై అభిప్రాయ సేకరణ సమావేశం నిర్వహించినట్లు స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతు బంధు పథకంపై సహకార సంఘం లో గల సభ్యులు తమ అభిప్రాయాలు సూచనలు ఇవ్వాల్సిందిగా సభాముఖంగా ఆయన కోరారు. సమావేశంలో సంఘం సభ్యులు మాట్లాడుతూ రైతులకు 80 సంవత్సరాలు వచ్చే వరకు రైతు బీమా వర్తింపజేయాలని, రైతు బంధు పథకం 10 ఎకరాలు వరకు ఇవ్వాలని వారు సమావేశంలో కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శపథం రెడ్డి, వైస్ ఎంపీపీ లక్ష్మారెడ్డి, అగ్రికల్చర్ ఆఫీసర్ కిషన్, ఏ ఏ ఓ లావణ్య, పిఎసిఎస్ సెక్రటరీ, సహకార సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు దుబ్బాక లో ప్రజాప్రతినిధుల ఆత్మీయ సన్మాన సభ



దుబ్బాక:జూలై 02,(తెలంగాణ కెరటం): దుబ్బాక నియోజకవర్గంలో పదవీకాలం పూర్తి చేసుకున్న ప్రజాప్రతినిధులు, నామినేటెడ్ ప్రతినిధులకు ఈ నెల మూడున ఆత్మీయ సన్మాన సభ నిర్వహిస్తున్నట్లు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మాజీ మంత్రి హరీశ్ రావు ముఖ్య అతిథిగా హాజరవుతున్న కార్యక్రమానికి జడ్పీటీసీలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, కో ఆప్షన్ సభ్యులు, తాజా మాజీ సర్పంచులు, నామినేటెడ్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్లు హాజరుకావాలని కోరారు.

## కొమ్మూరిపై అసత్య ఆరోపణలు మానుకోవాలి

### - కొమురవేల్లి దేవస్థాన తాజా మాజీ చైర్మన్ పర్పాటకం లక్ష్మరెడ్డి



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి జులై 2 : జనగామ కు చెందిన ఎర్రమల్ల సుధాకర్ అనే వ్యక్తి జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పై అసత్య ఆరోపణలు మానుకోవాలని కొమురవెల్లి దేవస్థానం తాజా మాజీ చైర్మన్ పర్పాటకం లక్ష్మారెడ్డి, చేర్యాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్ము రవి అన్నారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడడమే కాకుండా సొంత వాహనాన్ని దగ్ధం చేసుకుని డ్రామాలు ఆడితే ఎవరూ నమ్మరని హితవు పలికారు. వారి వాహనాన్ని దగ్ధం చేస్తే పోలీసులతో విచారణ చేయించుకోవాలే తప్ప లేని పోనీ ఆరోపణలు చేసి కార్యకర్తల్లో గందరగోళం సృష్టించవద్దన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రత్యర్థులతో కుమ్మక్కై డబ్బులకు అమ్ముడుపోయి సొంత పార్టీకి ద్రోహం చేసారని విమర్శించారు. ఇప్పటికైనా పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు మానుకోవాలని, లేదంటే తగిన బుద్ధి చెప్పడం తప్పదన్నారు. ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ నాయకులు భూమని బాలరాజు, రమేష్, రాజు గణపురం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డిపై కేసు నమోదు

సాయిబాబా పాఠశాల ఛైర్మన్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి నిర్లక్ష్యం వల్లే పాఠశాల గది పైకప్పు కూలిందని కడప పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. కడప నగరంలోని అక్కయ్యపల్లిలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డికి సంబంధించిన ప్రైవేటు పాఠశాలలో పైకప్పు పెచ్చులూడి ఆరుగురు విద్యార్థులకు గాయాలయ్యాయి. వారిలో ఇద్దరికి బలమైన గాయాలు కాగా.. నగరంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

# బ్రిటిష్ కాలం నాటి చట్టాలకు సెలవు



తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి: ఈ నెల నుంచి కొత్త క్రిమినల్ చట్టాలు అమల్లోకి వస్తుండటంతో బ్రిటిష్ కాలం నాటి చట్టాలకు తెరపడిందని. భారత న్యాయ వ్యవస్థలో మూడు కొత్త నేర చట్టాలైన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం. భారత శిక్షా స్మృతి (ఐపీసీ), కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్(సీఆర్‌పీసీ), భారత సాక్ష్యాధార చట్టాలను ఇప్పుడు ఉన్న పరిస్థితులకు తగ్గట్టుగా మార్చారని . అయితే, కొత్త చట్టాలలో జీరో ఎఫ్ఐఆర్, ఫిర్యాదులను ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పాటు ఎస్ఎంఎస్ పద్ధతిలో సమన్లు జారీ చేసే అవకాశం ఉంటుందని. పెద్ద నేరాలకు సంబంధించిన క్రైమ్ సీన్లను తప్పనిసరి వీడియోల్లో చిత్రీకరించడం వంటి కొత్త రూల్స్ న్యాయ వ్యవస్థలోకి వచ్చాయి. అలాగే, మహిళలు, పిల్లలపై నేరాలపై ఘోరమైన నేరంగా పేర్కొనిందని. మైనర్‌పై సామూహిక అత్యాచారానికి మరణశిక్ష లేదా జీవిత ఖైదు విధించేలా నిబంధనను తీసుకొచ్చిందని. ఇక, కొత్త చట్టాల ప్రకారం ఫిర్యాదుల నుంచి నోటీసులు ఇచ్చే అంశం పూర్తిగా అన్నీ ఆన్‌లైన్‌లో జరగనున్నాయి. పోలీసు స్టేషన్‌కు వెళ్లే పని లేకుండా ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ ద్వారా కంప్లైంట్ చేసే అవకాశం ఉంది. ఎస్ఎంఎస్ ద్వారా కూడా సమన్లు పంపించే అవకాశం ఉంది. పరిధితో సంబంధం లేకుండా ఏ పోలీస్ స్టేషన్‌లో అయినా ఎఫ్ఐఆర్ నమోదు చేసే జీరో ఎఫ్ఐఆర్ విధానం కూడా అమల్లోకి తీసుకొచ్చింది. అరెస్టైన వ్యక్తి కుటుంబానికి, స్నేహితులకు సమాచారాన్ని పంచుకునే వీలు కల్పించడంతో పాటు వివరాలను పోలీస్ స్టేషన్లలో ప్రదర్శించే ఛాన్స్ ఈ కొత్త చట్టాల్లో పొందుపర్చారని. కావున ప్రభుత్వమే ,ప్రజలకు అవగాహనా శిబిరాలు ప్రతి గ్రామాల్లో, ఆఫీసులలో నిర్వహించి , వారిని చైతన్య పరచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అని న్యాయవాది ప్రదీప్ కుమార్ మరియు భాస్కర్ రెడ్డిఅభిప్రాయపడ్డారు

## జట్కా పద్ధతిలోనే అమ్మవార్లకు నైవేద్యం సమర్పించాలి



తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి: ఈనెల 5వ తేదీ నుండి ఆషాడమాసం సందర్భంగా యావత్ తెలంగాణ ప్రాంత ప్రజలు బోనాల పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటామని. మరియు గ్రామదేవతలయిన మైసమ్మ, పోచమ్మ, దుర్గమ్మ, ఎల్లమ్మ దేవతలకు యాటలను, కోళ్లను ఆనాదిగా వస్తున్న జట్కా పద్ధతిలోనే దేవీ, దేవతలకు సమర్పించాలని హిందువులకు అందరికీ తెలియజేస్తున్నామని. కానీ మన సాంప్రదాయాలు మరిచిపోయి హలాల్ చేయుడం వలన ఎంగిలి యాటకూర, కోడికూరను దేవీ, దేవతలకు సమర్పించడం మహాపాపం కనుక హిందు వాహిని ఆధ్వర్యంలో అందరికీ తెలియజేయునైనదని జట్కా పద్ధతిలో మాత్రమే యాటకూర, కోడి కూరను నైవేద్యంగా సమర్పించి అమ్మవార్ల ఆశీర్వాదం పొందాలని యావత్ హిందూ సమాజకి హిందూ వాహిని ప్రాంత సంపర్క సహ ప్రముఖు కస్తూర్ భూమి రెడ్డి (న్యాయవాది) తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత కార్యాలయ సహ ప్రముఖ్ ఆకుల ప్రశాంత్ మరియు జిల్లా అధ్యక్షులు బసవరాజు సత్యం జిల్లా కార్యాలయ ప్రముఖ్ దొడ్ల శ్రీకాంత్ , జిల్లా విధి సహ ప్రముఖ్ దొనే అశోక్ , జిల్లా విధి సహ ప్రముఖ్ ప్రొద్దుటూరు శ్రీకాంత్ , సిద్దిపేట పట్టణ సహ ప్రముక్ మహేష్ రెడ్డి చిన్నకోడూరు మండల అధ్యక్షులు ఐలయ్య గారు మరియు నిఖిల్ పాల్గొన్నారు

## అక్రిడిటేషన్ కమిటీలో ఎఐఎంఎకు స్థానం కల్పించాలి



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,02 : ఆల్ ఇండియా మీడియా అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో అదనపు జిల్లా కలెక్టర్ లక్ష్మి కిరణ్ ను మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి, వినతి పత్రం అందజేశారు. జర్నలిస్టులకు జారీ జేసే అక్రిడిటేషన్ సెలక్షన్ కమిటీ లో ఆల్ ఇండియా మీడియా అసోసియేషన్ కు కూడా స్థానం కల్పించి సభ్యులుగా చేర్చుకోవాలని కోరారు. తమ సంఘం ద్వారా వచ్చే విజ్ఞప్తులను కూడా పరిగణనలోకి తీసుకొని జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం, సంక్షేమం కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కరీంనగర్ డిపిఆర్వో వీరాంజనేయులును కూడా కలిసి విజ్ఞాపన పత్రం అందజేసి, పలు అంశాలపై వారితో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎఐఎంఎ నాయకులు చౌటపల్లి తిరుపతి, ఖాజా సల్మాన్, కె.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,02 : ఆల్ ఇండియా మీడియా అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో అదనపు జిల్లా కలెక్టర్ లక్ష్మి కిరణ్ ను మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి, వినతి పత్రం అందజేశారు. జర్నలిస్టులకు జారీ జేసే అక్రిడిటేషన్ సెలక్షన్ కమిటీ లో ఆల్ ఇండియా మీడియా అసోసియేషన్ కు కూడా స్థానం కల్పించి సభ్యులుగా చేర్చుకోవాలని కోరారు. తమ సంఘం ద్వారా వచ్చే విజ్ఞప్తులను కూడా పరిగణనలోకి తీసుకొని జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం, సంక్షేమం కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కరీంనగర్ డిపిఆర్వో వీరాంజనేయులును కూడా కలిసి విజ్ఞాపన పత్రం అందజేసి, పలు అంశాలపై వారితో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎఐఎంఎ నాయకులు చౌటపల్లి తిరుపతి, ఖాజా సల్మాన్, కె.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## తాళ్ల రాంపూర్ సొసైటీలో రైతుబంధు పథకంపై పది ఎకరాల సాగుచేసే రైతులకు అందించాలి..



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జులై 2: నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండలంలోని తాళ్లరాంపూర్ సొసైటీ ఫంక్షన్ హాల్ లో సొసైటీ చైర్మన్ పెద్దకాపు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన రైతుబంధు పథకం పై రైతుల అభిప్రాయ సేకరణ కై ప్రత్యేక మహాజనసభ నిర్వహించారు. మండల కేంద్రమైన ఏర్గట్ల సొసైటీ పరిధిలో సొసైటీ అధ్యక్షులు బర్మా నరసయ్యఅధ్యక్షతన ప్రత్యేక మహాజన సభ ఆయా సొసైటీ పరిధిలోని రైతులతో అభిప్రాయ సేకరణ నిర్వహించారు. 10, ఎకరాల వరకు సాగుచేసే రైతులకు, చిన్న, సన్నకారు రైతులకు సైతం ఒక ఎకరం నుండి పది ఎకరాలలో భూమి ఉన్నప్రతి రైతుకు అందించాలని రైతులు అభిప్రాయం వెల్లడించడంతో, తాళారాంపూర్ సొసైటీలో, ఏర్గట్ల సొసైటీలో రైతుల అభిప్రాయం మేరకు తీర్మానం చేశారు.

ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి పాపయ్య, మానిటరింగ్ అధికారి మంజుల దేవి, సొసైటీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి ఏ.వో. అబ్దుల్ మాలిక్, ఏ.ఈ.ఓ. లు సాయి సచిన్, శివాని, సొసైటీ డైరెక్టర్లు, సొసైటీ కార్యదర్శులు, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## నూతన బాల్కొండ ఎస్సై ను సన్మానించిన కిషన్ నగర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు

తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జులై 2 : నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలంలోని కిషన్ నగర్ గ్రామానికి చెందిన గ్రామ కాంగ్రెస్ నాయకులు మంగళవారం రోజున బాల్కొండ పోలీస్ స్టేషన్ కు వెళ్లి నూతనంగా బాల్కొండ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన యాసిన్ అరపత్ ను కిషన్ నగర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు ,అభినందనలు తెలియజేసి, పూలమాలలు వేసి శాలువలు కప్పి ఘనంగా కిషన్ నగర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కిషన్ నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కనికరపు గంగాధర్, డి.సి.సి. డెలిగేట్ మండల ఉపాధ్యక్షులు తమ్మె కపిల్ కుమార్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జక్క రాజలింగం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చాట్ల నరేష్, షైనీ నగేష్, సిలువేరి లక్ష్మీనారాయణ, రవికుమార్, బ్రహ్మదండి శ్రీనివాస్, తదితరులు అభినందనల, సన్మానాల కార్యక్రమంలో పాల్గొన్నారు.



## పిల్లల ఎదుగుదలను అంగన్వాడీ కేంద్రాంలో పర్యవేక్షించిన

### - కౌన్సిలర్ గోన్నెపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి



దుబ్బాక:జూలై02,(తెలంగాణ కెరటం): సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని చెల్లాపూర్ వార్డులో మంగళవారం అంగన్వాడీ కేంద్రాలలో పసిపిల్లల ఎదుగుదలను గురించి వారికి ఇచ్చే ఫుడ్ గురించి పర్యవేక్షించిన కౌన్సిలర్ గోన్నెపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,బాలింతలు వారికి ఇచ్చే ఫుడ్, గుడ్లు, బాలా అమృతం పిల్లలకు పెట్టీ పిల్లల ఎదుగుదల చూడండి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్పి లావణ్య, అంగన్వాడీ టీచర్లు కల్పన, పద్మ, సుజాత అయాలు, మరియు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,02 : మెట్పల్లి మండల ప్రజాపరిషత్ లో మంగళవారం మెట్పల్లి పట్టణానికి చెందిన పలువురు లబ్ధిదారులకు 58,06,728 యాభై ఎనిమిది లక్షల ఆరువేల ఏడువందల ఇరవై ఎనిమిది రూపాయల విలువగల 58 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి మున్సిపల్ చైర్మన్ రణవేని సుజాత, సత్యనారాయణ, వైస్ చైర్మన్ బోయిన్ పల్లి చంద్రశేఖర రావు, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బడాభీంగల్ విడిసి అధ్యక్షుడిగా బాలరాజు, ఉపాధ్యక్షుడుగా దండు మహేష్



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జులై 2: నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలం బడాభీంగల్ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్ష ఎన్నికలలో రెండు పార్టీల అభ్యర్థులు పోటీలో నిలబడగా, కాంగ్రెస్ పార్టీ తరపున నిలబడిన అభ్యర్థి సాలిపురం బాలరాజును అధ్యక్షుడిగా, కాంగ్రెస్ పార్టీకే చెందిన దండు మహేష్ ను ఉపాధ్యక్షుడిగా 31 మంది గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ 11 సార్లు గ్రామాభివృద్ధి కమిటీ సభ్యుడిగా సేవల అందించినందుకు నన్ను అధ్యక్షుడిగా గెలిపించిన బడా భీంగల్ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. బడా భీంగల్ ను అన్ని విధాలుగా అభివృద్ధి పరచుటకు కృషి చేస్తానని తెలిపారు. గెలుపొందిన బాల్ రాజ్, దండు మహేష్ లను బడాభీంగల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పిట్ల శ్రీను, వడ్ల సురేష్ లు సన్మానించారు.

## నేడు చంద్రబాబు సమీక్ష

రాష్ట్రంలో రహదారులన్నీ అభివృద్ధి చేస్తామని, గుంతలు లేకుండా చేస్తామని ఎన్నికల వేళ కూటమి నేతలు హామీ ఇచ్చారు. అధికారం చేపట్టిన వెంటనే ప్రభుత్వం గుంతల రోడ్లపై దృష్టి పెట్టి, అంచనాలు రూపొందించింది. సీఎం చంద్రబాబు ఆర్అండ్‌బీ అధికారులతో ఈవాళ సమీక్ష నిర్వహించనున్నారు. గుంతల రోడ్లు, రహదారుల విస్తరణ, ఎన్‌డీబీ ప్రాజెక్ట్, హై ఇంపాక్ట్ రోడ్లు, కేంద్ర రహదారి మౌలిక వసతుల నిధితో విస్తరించాల్సిన రోడ్లు. తదితరాలు అన్నింటిపై చర్చించి, నిర్ణయం తీసుకోనున్నారు.

Edited, Printed Published & Owned by **KUKKLA RAJU**, Printed at: **VARNITHA PRINTING PRESS**, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR: **KUKKLA RAJU**. **RNI NO TELTEL/2022/82307** Cell: 9032191112 **Email:** telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net